కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 02, జూలై 2025 | 16 పేజీలు



## ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి
# ప్రభుత్వం కృషి చేయాలి

2వ పేజీలో...

- తక్షణమే రూ.20వేల కోట్లు కేటాయించాలి - ఆకునూరి మురళి, ప్రొ.కోదండరాం, అద్దంకి దయాకర్,డా.మహమ్మద్ రియాజ్‌లు కృషి చేయండి - ముఖ్యమంత్రికి విన్నవించండి - సీపీఐ(మావోయిస్టు) రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

# ఫిట్ లెస్

- అధికారుల విస్తృత తనిఖీలు
- ఫిట్నెస్ పరీక్షలు చేయించకపోతే చర్యలు
- నిబంధనలు పాటించకపోతే బస్సుల సీజ్
- కేసులు నమోదు చేస్తున్న అధికారులు
- ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల భారం
- ఫీజుల నియంత్రణ చట్టం అమలుకు డిమాండ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** వేసవి సెలవులు అనంతరం విద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఒకవైపు అడ్మిషన్స్ ప్రక్రియ మరోవైపు తరగతుల నిర్వహణ మొదలైంది. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తరగతుల నిర్వహణ వేగవంతం చేసింది. వేసవి సెలవుల్లో విస్తృత ప్రచారం చేపట్టి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించారు. తల్లిదండ్రుల కోరిక మేరకు విద్యార్థుల సౌకర్యం నిమిత్తం ప్రైవేటు యాజమాన్యాలు బస్సులను ఏర్పాటు చేశారు. గ్రామాల నుండి విద్యార్థులను పట్టణాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు రప్పించేందుకు బస్సులను ఏర్పాటు చేసి సమయానికి తీసుకువస్తున్నారు.

ప్రతి సంవత్సరం ఈ విధానము ప్రైవేట్ యాజమాన్యాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కూడా గ్రామాలకు బస్సులను పంపి విద్యార్థులను కళాశాలకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో బస్సుల ఫిట్ నెస్ పై రవాణా శాఖ నిఘా పెట్టింది. ఫిట్ లెస్ బస్సుల విషయంలో రవాణా శాఖ అత్యంత జాగ్రత్త వహిస్తుంది. ఫిట్నెస్ పరీక్షలు యాజమాన్యాలు కొందరు బస్సులకు నిర్వహించగా మరికొందరు ఫిట్నెస్ పరీక్షలు చేయించకుండానే బస్సులను నడుపుతున్నారు. విద్యార్థులను ఆయా గ్రామాల నుండి పాఠశాలలకు, కళాశాలలకు తీసుకొస్తున్నారు. జిల్లాలో రవాణా శాఖ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి బస్సులను తనిఖీ చేస్తున్నారు. ఫిట్నెస్ ఉందా అనే విషయమై తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. ఫిట్నెస్ లేకపోతే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. దీంతో రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేస్తూ పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. జిల్లాలో ఆయా పాఠశాలల్లో వేల సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారు. నిత్యం ఆయా గ్రామాల నుండి పాఠశాలలకు బస్సుల్లో వచ్చి వెళ్తుంటారు. ఫిట్నెస్ లేకపోతే సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే రవాణా శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు.

2వ పేజీలో...

# వర్షాలతో రోడ్లు జలమయం




- డ్రైనేజీలలో పేరుకు పోయిన చెత్తాచెదారం
- రోడ్ల వెంట మోకాళ్ళ వరకు వరద నీరు
- వర్షాలు పడితే రోడ్ల వెంట వెళ్లలేక పోతున్న జనాలు
- వాహనదారులు తీవ్ర ఇబ్బందులు

2వ పేజీలో...

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వర్షాలతో వరద నీరు డ్రైనేజీల నుండి వెళ్లాల్సిందే పోయి డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో వరద నీరు రోడ్లపై వచ్చి రోడ్ల వెంట వెళ్లే వాహనను పాదాచార్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీ ఎంతో పాటు 20 మండలాలు ఉన్నాయి. కాగా మున్సిపాలిటీలలో మున్సిపల్ సిబ్బంది, గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది, డ్రైనేజీలలో చెత్త, చదరం తీయకపోవడం డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం తో వర్షా లతో తీవ్రంగా వచ్చిన వరద నీరు డ్రైనేజీల నుండి వెళ్ళాక చెత్తాచెదారం తట్టుకోవడంతో ఆ వరద నీరు మోకాలు ఎత్తువరకు రోడ్లపైకి రావడంతో ఆవర ద నీరు ఇండ్లలోకి పోవడంతో పాటు రోడ్ల వెంట ఉన్న షాపులలోకి వెళుతున్నాయి.

## అల్ఫోర్స్‌లో ఘనంగా డాక్టర్స్ డే,చార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలు




16వ పేజీలో...



# ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలి

## - తక్షణమే రూ.20వేల కోట్లు కేటాయించాలి - ఆకునూరి మురళి, ప్రొ.కోదండరాం, అద్దంకి దయాకర్,డా.మహమ్మద్ రియాజ్‌లు కృషి చేయండి - ముఖ్యమంత్రికి విన్నవించండి -సీపీఐ(మావోయిస్టు) రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్

**జమ్మికుంట (హుజూరాబాద్‌ఆర్సీ) ప్రభాతవార్త :**

ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు కనీస చర్యలు తీసుకోవడం లేదని, ఎన్నికల సమయంలో చాలా హామీలు ప్రకటిస్తూ పాలనలోకి రాగానే పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విద్య అంగట్లో సరకు అయిందని, తక్షణమే రూ.20వేల కోట్లు నిధులు ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి విడుదల చేయాలని సీపీఐ(మావోయిస్టు) రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా ఆరోపించారు. జనాభా పెరుగుదలకు తగినట్లుగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను పెంచకపోవడం వలన విద్య ప్రైవేట్ రంగం ద్వారా కొనుక్కోవలసిన పరిస్థితి దాపురించిందని, ప్రభుత్వ విద్యను పాలకులు ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని,విద్యా వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి రాజకీయ పార్టీలు పోటీపడుతున్నాయని, రాజకీయ నాయకులు సొంతంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేస్తూ పెద్దఎత్తున వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు ఒక్కరు కూడా ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోరని, విద్యా వ్యాపారం చేస్తున్నవారికి ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అవకాశం ఉండకూడదని, పాఠశాలల్లో, కళాశాలల్లో కనీస సౌకర్యాలు, వసతులు కల్పించకపోవడం, అవసరం ఉన్నంత భోదనా సిబ్బంది లేకపోవడం వలన విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ వసతి గృహాలన్ని అరకొరవసతులతో ఉన్నవని మండిపడ్డారు. ప్రభుత్వ వసతి గృహాలలో మొత్తం విద్యార్థులలో 5 విద్యార్థులకు కూడా వసతి సౌకర్యంలేదని,ప్రైవేట్ విద్యా సంస్థలు వ్యాపారం చేసుకోవడానికి ఫీజ్ రియంబర్స్మెంట్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ విద్యాసంస్థలను కనుమరుగు చేస్తున్నారని, ఫీజ్ రియంబర్స్మెంట్ సదుపాయం కాకుండా విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వ విద్యా సంస్థలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇంజనీరింగ్, మెడికల్, డిగ్రీ, పీజీ విద్యాసంస్థలకు తక్షణమే ప్రభుత్వం నూతన భవనాలు నిర్మించి శాస్త్రీయ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఉపయోగపడే కొత్త కోర్సులతో పాఠ్యాంశాలు రూపొందించాలని, భారతదేశ సామాజిక అవగాహన, ప్రాపంచికదృక్పథం కల్పించే పాఠ్యాంశాలు ఉండేలా చూడాలని,ప్రభుత్వ విద్య 80గా, ప్రభుత్వ నియంత్రణతో కూడిన ప్రైవేట్ విద్య 20 మించకుండా ఉండాలని, ప్రస్తుతం ప్రభుత్వ విద్యావకాశాలు పొందుతున్న వారు 31 కాగా ప్రైవేట్ విద్యావకాశాలు పొందుతున్నవారు 69 ఉన్నారని పేర్కొన్నారు. వృత్తివిద్యా కోర్సులన్నీ ప్రభుత్వ విద్యాసంస్థలలోనే ఉండాలని,ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకున్న వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేటప్పుడు కనీసం 25 అదనంగా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో ఇప్పటికీ ఆదివాసి, గిరిజనులలో 22 మాత్రమే అక్షరాస్యత ఉన్నదని, ఇది పాఠశాల విద్య, ఉన్నత విద్యలో 5 మించలేదని, దళితులలో ఇప్పటికీ అక్షరాస్యత సుమారు 41గా ఉన్నది. ఇది పాఠశాల విద్యలో 8 మించలేదని, ఒకటి రెండు రాష్ట్రాలలో తప్ప అన్ని రాష్ట్రాలలో దాదాపు ఇదే పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం వార్షిక బడ్జెట్ లో విద్యారంగానికి చాలా తక్కువ బడ్జెట్ కేటాయిస్తుందని, అత్యంత ప్రాధాన్యతా రంగాలైన విద్య, వైద్య, సంక్షేమ, వ్యవసాయ రంగాలకు ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని, విద్యార్థులు సకాలంలో పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవడానికి రవాణా వసతి ఏర్పాటు చేయాలని, సైకిళ్ళు, ఆటోలు, మినీ బస్సులు సమకూర్చాలని,మాతృభాషా బోధనతో పాటు ఇంగ్లీష్ బోధనకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ బీజేపీ మనువాదుల ఎన్ఈపీ ప్రతిపాదనలను ఎండగట్టాలని, రద్దు చేసుకునే వరకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాపక, అధ్యాపకేతర ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, నూతనంగా ప్రారంభించిన మోడల్, కస్తూర్భాగాంధీ, సోషల్ వెల్ఫేర్ మరియు అన్ని రకాల గురుకులాలలో నియామకమైన కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేసి విద్యార్థులకు పూర్తిస్థాయిలో బాధ్యతగా వృత్తి ధర్మాన్ని నిర్వహించేలా చేయాలని,విద్యార్థులలో సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను, బాధ్యతను నేర్చుకోవడానికి ఉపయోగపడే కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థిసంఘ ఎన్నికలు తప్పక నిర్వహించాలని, ప్రతి విద్యార్థి, విద్యార్థిని తన సామర్థ్యాన్ని బట్టి ఎదగడానికి ప్రభుత్వమే పూర్తిబాధ్యత చేపట్టాలని డిమాండ్ చేశారు. మానవ విలువలను, శాస్త్రీయ విద్యను, ఉద్యోగ, ఉపాధికి ఉపయోగపడే విద్యను నేర్పాల్సిన ప్రభుత్వాలు పూర్తిగా బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, మానవ విలువలు, ప్రజాస్వామ్య పద్ధతులు మరియు కనీసం రాజ్యాంగ అధ్యయనం, సమాజ సోయి ఉండేలా విద్యార్థులను తర్ఫీదు చేసినప్పుడే “నేటి బాల, బాలికలు రేపటి బావిభారత పౌరులవుతారు“ అనే లక్ష్యం సార్థకం అవుతుందని అభిప్రాయపడ్డారు.ఆకునూరి మురళి, ప్రొ. కోదండరాం, అద్దంకి దయాకర్, డా. మహమ్మద్ రియాజ్ మీరందరూ ముఖ్యమంత్రికి సలహాలు, సూచనలు ఇస్తూ సంప్రదింపులు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి, అభివృద్ధి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిమాండ్ చేశారు.

## ఎదురుకాల్పుల్లో ఇరువురు మావోయిస్టులు మృతి

ఒడిస్సా రాష్ట్రం కంథమల్ జిల్లా బలిగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని సుకలడ గ్రామం సమీపంలో డీవీఎఫ్ బలగాలు యాంటీ నక్సల్స్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ ఆపరేషన్ సమయంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం సంఘటన ప్రదేశాన్ని పరిశీలించగా రెండు మావోయిస్టు మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులు కేకేబీఎన్ డివిజన్‌కు చెందిన మకుం (ఏసీఎం), రాహుల్ ఏసీ, చందన్ (పీఎం)లుగా గుర్తించారు. అదేవిధంగా సంఘటన స్థలం నుంచి ఒక 303 రైఫిల్, 1 పిస్టల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# వర్షాలతో రోడ్లు జలమయం

### డ్రైనేజీలలో పేరుకు పోయిన చెత్తాచెదారం
### రోడ్ల వెంట మోకాళ్ళ వరకు వరద నీరు
### వర్షాలు పడితే రోడ్ల వెంట వెళ్లలేక పోతున్న జనాలు
### వాహనదారులు తీవ్ర ఇబ్బందులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వర్షాలతో వరద నీరు డ్రైనేజీల నుండి వెళ్లాల్సిందే పోయి డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో వరద నీరు రోడ్లపై వచ్చి రోడ్ల వెంట వెళ్లే వాహనను పాదాచార్యులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీ ఎంతో పాటు 20 మండలాలు ఉన్నాయి. కాగా మున్సిపాలిటీలలో మున్సిపల్ సిబ్బంది,గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది, డ్రైనేజీలలో చెత్త, చదరం తీయకపోవడం డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం తో వర్షా లతో తీవ్రంగా వచ్చిన వరద నీరు డ్రైనేజీల నుండి వెళ్ళాక చెత్తాచెదారం తట్టుకోవడంతో ఆ వరద నీరు మోకాలు ఎత్తువరకు రోడ్లపైకి రావడంతో ఆవర ద నీరు ఇండ్లలోకి పోవడంతో పాటు రోడ్ల వెంట ఉన్న షాపులలోకి వెళుతున్నాయి. జగిత్యాల పట్టణంలోని తాహ సిల్ చౌరస్తా ప్రాంతంలో సిటీ మెయిన్ టేలర్ పక్కన పెద్ద డ్రైనేజీ ఉండగా ఆ ప్రాంతంలో డ్రైనేజీని జాలీతోని మూసివేయగా చెత్తాచెదారం ప్లాస్టిక్ వస్తువులు అజాలీ నీ మూసిపోవడంతో వర్షానికి వచ్చే వరద నీరు డ్రైనేజీలోకి పోకుండా రోడ్డుపైకి రావడంతో షాపులలోకి ఇళ్లలోకి వరద నీరు రావడంతో కాలనీవాసులు షాపుల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వరద నీరు టవర్ ప్రాంతం మార్కెట్ రోడ్డు అంగడి గద్దలు , తదితర ప్రాంతాల నుండి తీవ్రంగా వరదరావడంతో తాసిల్ చౌరస్తా ప్రాంతం వరద నేటితో ఆ ప్రాంతం జలమాయ మ వుతుంది. అంతేకాకుండా జంబికాద్దే విద్యానగర్ మిషన్ కాంపౌండ్ కృష్ణానగర్ సంతోష్ నగర్ విజయపురి మార్కెట్ రోడ్డు , పురాని పేరు కొత్త బస్టాండ్ తదితర ప్రాంతాలలో వరద నీరు రోడ్లపైకి రావడంతో పాటు ఇళ్లలోకి పోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అంతేకాకుండా మెట్పల్లి కోరుట్ల ధర్మపురి రాయికల్ మున్సిపాలిటీ ప్రాంతాలతో పాటు అనేక గ్రామాలలో కూడా డ్రైనేజీలు సుక్రమంగా శుభ్రం చేయకపోవడం అంతేకాకుండా గతంలోనే కట్టిన డ్రైనేజీలు కావడంతో అవి చిన్నగా ఉండడం తో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి ఇళ్లలోకి పోవడంతో ఆయా కాలనీల వసూల ,గ్రామాల ప్రజలు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా వర్షాలతో వచ్చిన వరద నీరు డ్రైనేజీల గుంట వెళ్లకుండా ఉండడంతో ఇళ్ళ ముందర నీరు నిలిచి ప్రజలు అనారోగ్యాల వారిని పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి జగిత్యాల జిల్లాలోని జిల్లా కేంద్రంతోపాటు రాయికల్ మెట్పల్లి కోరుట్ల ధర్మపురి మున్సిపాలిటీలు అనేక మండలాలలోనే గ్రామాలలో డ్రైనేజీలు రోడ్లు శుభ్రం చేయాలని వర్షపు నీరు డ్రైనేజీల గుండా వే ల్లేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ఫిట్‌లెస్

### అధికారుల విస్తృత తనిఖీలు ఫిట్నెస్ పరీక్షలు చేయించకపోతే చర్యలు
### నిబంధనలు పాటించకపోతే బస్సుల సీజ్
### కేసులు నమోదు చేస్తున్న అధికారులు
### ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజుల భారం ఫీజుల నియంత్రణ చట్టం అమలుకు డిమాండ్

**జమ్మికుంట (హుజూరాబాద్‌ఆర్సీ) ప్రభాతవార్త :**

వేసవి సెలవులు అనంతరం విద్యా సంవత్సరం ప్రారంభమైంది. ఒకవైపు అడ్మిషన్స్ ప్రక్రియ మరోవైపు తరగతుల నిర్వహణ మొదలైంది. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తరగతుల నిర్వహణ వేగవంతం చేసింది. వేసవి సెలవుల్లో విస్తృత ప్రచారం చేపట్టి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించారు. తల్లిదండ్రుల కోరిక మేరకు విద్యార్థుల సౌకర్యం నిమిత్తం ప్రైవేటు యాజమాన్యాలు బస్సులను ఏర్పాటు చేశారు. గ్రామాల నుండి విద్యార్థులను పట్టణాలలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు రప్పించేందుకు బస్సులను ఏర్పాటు చేసి సమయానికి తీసుకువస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ విధానము ప్రైవేట్ యాజమాన్యాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కూడా గ్రామాలకు బస్సులను పంపి విద్యార్థులను కళాశాలకు తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో బస్సుల ఫిట్ నెస్ పై రవాణా శాఖ నిఘా పెట్టింది. ఫిట్ లెస్ బస్సుల విషయంలో రవాణా శాఖ అత్యంత జాగ్రత్త వహిస్తుంది. ఫిట్నెస్ పరీక్షలు యాజమాన్యాలు కొందరు బస్సులకు నిర్వహించగా మరికొందరు ఫిట్నెస్ పరీక్షలు చేయించకుండానే బస్సులను నడుపుతున్నారు. విద్యార్థులను ఆయా గ్రామాల నుండి పాఠశాలలకు, కళాశాలలకు తీసుకొస్తున్నారు. జిల్లాలో రవాణా శాఖ అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి బస్సులను తనిఖీ చేస్తున్నారు. ఫిట్నెస్ ఉందా అనే విషయమై తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. ఫిట్నెస్ లేకపోతే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. దీంతో రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేస్తూ పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. జిల్లాలో ఆయా పాఠశాలల్లో వేల సంఖ్యలో విద్యార్థులు చదువుకుంటున్నారు. నిత్యం ఆయా గ్రామాల నుండి పాఠశాలలకు బస్సుల్లో వచ్చి వెళ్తుంటారు. ఫిట్నెస్ లేకపోతే సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే రవాణా శాఖ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు.

ఫిట్నెస్ లేకపోతే సహించేది లేదని అధికారులు అంటున్నారు. డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్స్ ఉండాలని, వాహనాలకు సంబంధించి అన్ని ధ్రువపత్రాలు ఉండాలని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స ఇట్లు అందుబాటులో ఉంచాలని బస్సుల రవాణాపై నిరంతరం నిఘా ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. వేసవి సెలవుల్లోనే బస్సులకు ఫిట్నెస్ ఉండేలా చూసుకోవాలని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు అధికారులు సూచించారు. అయినప్పటికీ నిరక్ష ్యం వహిస్తునడంతో తనిఖీలలో లోపాలు ఉన్నట్లు గుర్తించిన అధికారులు బస్సులను సీజ్ చేస్తున్నారు. కొందరు ఫిట్నెస్ రెన్యువల్ చేయించుకోకుండా రహదారులపై నడపడం నిబంధనలకు విరుద్ధం అంటున్నారు. బస్సుల విషయంలో అజాగ్రత్తగా ఉంటే విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారే ప్రమాదం ఉంటుంది. ఫిట్నెస్ లేని బస్సులను గుర్తించి సీజ్ చేయడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తున్నారు. రవాణా శాఖ నిబంధనల ప్రకారం ప్రతి పాఠశాల బస్సుపై సంస్థ పేరు చిరునామా, ఫోన్ నెంబర్ ఉండాలి. బస్సులకు తప్పనిసరిగా ఎల్లో కలర్ వేయించడంతోపాటు నాలుగు వైపులా పాఠశాలల పేరు రాయాలి. డ్రైవర్ వయసు 60 సంవత్సరాలకు మించి ఉండకూడదు. నాలుగు సంవత్సరాల సీనియార్టీతో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. బస్సుల్లో సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించవద్దు. వాహనాల్లో కిటికీలు సీట్లు, సక్రమంగా ఉండేలా చూసుకోవాలి. డ్రైవర్ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యుల ధ్రువీకరణ పత్రము అందజేయాలి. ప్రతి బస్సులో ఫిర్యాదుల పుస్తకము మెడికల్ కిట్ ఉండాలి. అటెండర్ ఉండాలి. యూనిఫాం ధరించాలి. పిల్లలు చేతులు తల బయటకు పెట్టకుండా కిటికీలకు జాలి ఏర్పాటు చేయాలి. అత్యవసర ద్వారము అగ్నిమాపక పరికరాలు ఉండాలి. ఫైర్ సమయంలో అలారం వచ్చేలా ఏర్పాటు చేయాలి. విద్యార్థులు సునాయాసంగా ఎక్కి దిగేందుకు మెట్లు ఉండాలి. రవాణా శాఖ పేర్కొన్న నిబంధనలను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాటించకపోతే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటారు. ఇది ఇలా ఉండగా ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాల దందా ప్రతి సంవత్సరం కొనసాగుతుంది. ఒకవైపు ఫీజుల మోత మరోవైపు పుస్తకాల భారము తోడవడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతుంది. తాము ఇచ్చే పుస్తకాలను మాత్రమే కొనాలని యాజమాన్యాలు జారీ చేస్తుండడంతో తల్లిదండ్రులు ఏమి చేయలేని పరిస్థితి నెలకొంది. నోట పుస్తకాలు తక్కువ ధరకు కొనుగోలు చేసుకోవచ్చు.

# బాల కార్మికులు పని చేస్తున్న హాట్ స్పాట్స్‌పై నిఘా

**-బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు - పెద్దపల్లి డిసిపి కరుణాకర్**

**-ఆపరేషన్ ముస్కాన్ 11 నిర్వహణపై సమీక్ష**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

గతంలో నమ్మోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్ పై నిఘా ఉంచాలని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ సూచించారు. జ్యూలె 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్11 నిర్వహణపై పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ పెద్దపల్లి జిల్లా ఆపరేషన్ ముస్కాన్11 టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులుతో డిసిపి కార్యాలయంలో మంగళవారం సమీక్షి ంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో రెస్క్యూ చేసిన పిల్లల యొక్క పరిస్థితి గురించి అడిగి తెలుసుకోవాలని సూచించారు. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని మరల స్కూల్ లలో చేర్పించాలని అన్నారు. అదేవిధంగా ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లల ను గుర్తించి వారిని సంబందిత హాస్పిటల్లో చేర్పించి పరిక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలని అన్నారు. ప్రతి షాప్స్ వద్ద బోర్డ్స్ ఏర్పాటు చేయించాలని సూచించారు. బాల్య వివాహాల చేయడం నేరమని, బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలని అన్నారు. 18 సంవత్సరాల లోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీలలో, పౌల్ట్రీ ఫామ్ లలో పని చేసిన, పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయిన, వదిలివేయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం చేయాలని అన్నారు. వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన తప్పిపోయిన, గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి నో చైల్డ్ లేబర్ ఆర్ ఎంప్లాయిడ్ హియర్ అనే ఫేషియల్ రికగ్నిషన్



సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, తప్పిపోయిన, వదిలివేయబడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, 112, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్ఐ దివ్య, శైలజ, వేణు గోపాల్, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ శ్రీధర్, ఎంఇఓ రామగుండం జి.చంద్రయ్య, సిడబ్ల్యూసి మెంబర్ శ్యామ్ సుందర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజమౌళి, ఎఎల్ఓ మంథని రవీందర్, డిడబ్ల్యూఓ వేణు, డిసిపిఓ జితేందర్ తదితరులున్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో మాధవి

**ఓదెల ప్రభాతవార్త:**



ఓదెల మండలం లోని కనగర్తి దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి మాధవీ ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, అకాడమీ ప్రారంభం లో విద్యార్థుల నమోదు ఎలా జరిగింది, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూని ఫాం, మరియు నోట్ పుస్తకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు, వేసవి సెలవుల సమయం లో ఉపాధ్యాయులు పొందిన శిక్షణ విద్యార్థులకు ఎలా ఉపయోగ పడుతుంది, బోధనా నైపుణ్యాలు ఎలా మెరుగుపడ్డది, ఉపాధ్యాయుల బోధన తరగతి గదిలో ఎలా ఉంటుందో అని పర్యవేక్షించారు కృత్యాధార బోధన (టి ఎల్ ఎం) తో పిల్లల అభ్యాసన సామర్థ్యాలు పెరుగుతాయని దాని మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలని, పూర్తి ఐన పాఠాలను ఎప్పటికప్పుడు చదువుకొని సందేహ నివృత్తి చేసుకోవాలని తెలుపుతూ దిశా నిర్దేశం చేశారు. కిచెన్ గార్డెన్ కు సంబంధించిన సలహాలు సూచనల మేరకు పిల్లలకు ఆర్గానికి వెజిటబుల్స్ అందే విధంగా కార్యాచరణను సూచించారు. క్రీడల్లో పాఠశాల విద్యార్థులు సాధించిన ఫలితాలకు సంబంధించిన అచీవ్మెంట్ రిజిస్టర్ తనిఖీ చేశారు, జాతీయ స్థాయి కి క్రీడాకారులను ప్రోత్సహించాలని తల్లి దండ్రులు గ్రామస్తులతో కలిసి పాఠశాల అభివృద్ధి లో భాగస్వాములుగా చేర్చాలని డీఈవో మాధవి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వై రమేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## ఏకగ్రీవంగా సాయిరాం ఆటో ట్రాలీ యూనియన్ ఎన్నిక

**ముత్తారం, ప్రభాతవార్త.**



సాయిరాం ఆటో ట్రాలీ ముత్తారం మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ముత్తారం మండల కేంద్రంలో మంగళవారం యూనియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షునిగా అల్లం దేవేందర్ రెడ్డి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా రాగుల మొగిలి, ప్రధాన కార్యదర్శిగా కోళ్ల శ్రీనివాస్, దురుశెట్టి కుమార్, కోశాధికారిగా మధుర కవి రఘు, నారాయణ స్వామి, ప్రచార కార్యదర్శి గుడి సాగర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా గెలిపించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

## శ్రీవాణి విద్యానికేతన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవాణి విద్యానికేతన్ హైస్కూల్ ఆధ్వర్యంలో సింగరేణి సెక్టార్ 3 డిస్పెన్సరీలో మంగళవారం డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. సమాజంలో వైద్యులు యొక్క గొప్ప పాత్రను హైలెట్ చేసే నాటికను ఈ సందర్భంగా ప్రదర్శించారు. విద్యార్థులు చేతితో తయారు చేసిన కృతజ్ఞత కార్డులు, పుష్పగుచ్ఛాలను వైద్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపల్ గూళ్ల మానస తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## పాక్సో కేసులో నేరస్తునికి 10 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్ష

**సుల్తానాబాద్ ప్రభాతవార్త:**

ఫోక్సో కేసులో నిందితునికి పదేళ్ల కారాగార జైలు శిక్షతోపాటు 2000 రూపాయల జరిమానాను పెద్దపల్లి కోర్టు న్యాయమూర్తి సునీత విధించింది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన ఓ యువతి ఇంటర్ పూర్తి చేసి ఇస్తారాకుల కంపెనీలో పనిచేసుకుంటూ ఉండేది. కంపెనీకి వెళ్లేటప్పుడు నిందితుడు షేక్ అన్వర్ పరిచయమై వెంటపడి మాయమాటలు చెప్పి కొద్దిరోజులు శారీరకంగా అనుభవించినాడు. పెళ్లి చేసుకోమని యువతి అడగగా నిందితుడు దాట వేయడంతో యువతి తన తల్లికి చెప్పుకోగా బాధితురాలు తల్లి అప్పుడు ఎస్సై రాజేష్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినారు. పోలీసులు విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. తదుపరి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేసి ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి కోర్టు పెద్దపల్లి కోర్టులో కేసు విచారణ జరిగగా జడ్జి సునీత ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తుడు షేక్ అన్వర్ నేరం చేసినట్లు రుజువు కావడంతో అతనికి 10 ఏళ్ల కాలం కఠిన కారగారా జైలు శిక్ష 2 వేల రూపాయల జరిమానా విధించారు.

## జీవితంపై విరక్తితో పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామానికి చెందిన మర్రిపల్లి చిన్న అంజయ్య తండ్రి పేరు హనుమంతు 84 సంవత్సరాలు గత కొద్దిరోజుల నుండి అనారోగ్య సమస్యల వలన మానసిక పరిస్థితి బాగాలేక జీవితంపై విరక్తి చెంది తనకు తానుగా అతని పొలం దగ్గర చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినాడని మృతుడి భార్య మర్రిపల్లి దుబ్బరాజు ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బండపల్లిలో శతాధిక వృద్ధురాలు మృతి

**చందుర్తి,జులై 01: ప్రభాత వార్త:**



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు గసికంటి రాజవ్వ (110) వయోభారంతో మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.రాజవ్వకు నలుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు.వీరిలో నలుగురు కుమారులు,ఇద్దరు కుమార్తెలు మృతి చెందారు.వృద్ధాప్యంలో కూడ ఎవరి ఆసరా లేకుండా తన పని తానే చేసుకునేదని తెలిపారు. ఆమె ఎక్కువగా సజ్జ, జొన్న రొట్టె, అంబలి, రాగి ముద్ద, పాలు, పెరుగు తింటూ ఆరోగ్యంగా ఉండేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మనుమండ్లు,ముని మనుమండ్లను కూడా ఆమె వివరించారు.

## ఓపెన్ స్కూల్ విధానంలో పదవ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు అడ్మిషన్ల ఆహ్వానం

**ముత్తారం, ప్రభాతవార్త:**

ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని అధ్యయన కేంద్రం ద్వారా ఓపెన్ స్కూల్ విధానంలో పదవ తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు అధ్యయన కేంద్రం కో ఆర్డినేటర్ ఇ.ఓదెలు తెలిపారు. అడ్మిషన్లకు ఆగస్టు 12 చివరి తేదీగా తెలిపారు. ఆర్థిక పరిస్థితులు, కుటుంబ కారణాల వల్ల పాఠశాల స్థాయిలోనే కొందరు చదువును మధ్యలో మానేస్తున్నారని, మరికొందరు పదో తరగతి పూర్తయ్యాక ఇంటర్ చదువును కొనసాగించలేకపోతున్నారని, చదువుకోవాల్సిన వయస్సులోనే ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయడంతో చదువుకునే అవకాశం కొల్పోతున్నారని, ఇలాంటి వారికి తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ద్వారా మళ్లీ చదివేందుకు అవకాశం కల్పిస్తోందని తెలిపారు. అడ్మిషన్స్ పొందాలనుకునే వారు 9866267927 నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

# రామగుండం కమిషనరేట్‌లో నిషేధాజ్ఞల కొనసాగింపు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను 01.07.2025 నుంచి 01.08.2025 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల పరిధిలో జ్యూలై 01, 2025 ఉదయం 6 గంటల నుంచి ఆగస్టు 01, 2025 ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిపి ఒక ప్రకటనలో తెలిపారు



## గ్రీన్ ఛాలెంజ్ లో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

మేడిపల్లి, ప్రభాతవార్త



మేడిపల్లి మండలంలో కేంద్ర, రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని పొరుమల్ల గ్రామంలో మంగళవారం మండల భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం (గ్రీన్ చాలెంజ్) నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వివిధ పార్టీల నాయకులు కూడా గ్రీన్ చాలెంజ్ నీ స్వీకరించి ప్రతి ఒక్కరు కనీసం రెండు మొక్కలైన నాటి పర్యవరన్ని రక్షి ంచాలని విజ్ఞప్తి చేశారు. మండలంలోని తొంబరావుపేట్, పోరుమల్ల గ్రామంలో ప్రధాన సమస్యలైన పోరుమల్ల గ్రామం నుండి నంది చౌక్ వరకు, తొంబర్రావుపేట్ గ్రామం నుండి కట్లకుంట వరకు గల కనెక్టివిటీ రోడ్లు మరి అధ్వానంగా ఉన్నాయని, ఇట్టి రోడ్లను అతి త్వరలో మంజూరు చేయించగలరని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ దశరథ్ రెడ్డి, మండల అద్యక్షులు చిట్యాల సురేష్, మాజీ ప్రజాప్రతినిధులు యస్ యన్ రెడ్డి, తౌటి తిరుపతి రెడ్డి, మామిడి ధర్మారెడ్డి, మ్యాకల రాజు,బత్తుల రమేష్, మధు, మండల నాయకులు రఘు, హన్మండ్లు, నీలం గంగాధర్, నాయకులు బూత్ అద్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి మండలంలోని కల్వకోట గ్రామానికి చెందిన మురళి జగిత్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ఆయనను పరీక్షి ంచిన వైద్యులు అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అని వైద్యులు తెలపడం తో గ్రామానికి చెందిన భరత్ సమాచారం తెలుసుకొని హాస్పిటల్ వరకు వెళ్లి రక్త దానం చేశారు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన లింగంపల్లి భరత్, చిరుత ప్రశాంత్ లను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, రోగి బంధువులు, స్నేహితులు అభినందించారు.

## కోరుట్ల త్రిశక్తి మాత ఆలయంలో అమ్మవారికి ఆషాడ బోనాలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా సోమవారం రాత్రి అమ్మవారికి అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించారు. ఉదయం అమ్మవారికి పంచ అమృతాలతో అభిషేకాలు నిర్వహించారు. డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాల నైవేద్యం సమర్పించుకున్నారు. అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజు భక్తులు వచ్చి తమ కోర్కెలు తీర్చాలని కోరుకున్న భక్తుల కోరికలు తీర్చిన అమ్మవారికి భక్తితో నైవేద్యంగా బోనం సమర్పించుకున్నారు. పట్టణంలో పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అందరి పట్ల అమ్మవారి దయ ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్ ప్రధాన కార్యదర్శి గజ్జెల శంకర్ కోశాధికారి అడువాల ప్రభాకర్, కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండల కేంద్రంలోని దేవాలయాల పునర్నిర్మాణం, మరమ్మత్తులకు నిధులు మంజూరు

**మేడిపల్లి, ప్రభాతవార్త :** వేములవాడ నియోజకవర్గం పరిధిలోని మేడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయనికి 45 లక్షల రూపాయలు సీజీఫ్ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. . ఈ నిధులతో ఆయా దేవాలయాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పునర్నిర్మాణం, మరమ్మతులు చేపట్టనున్నారు.. ఇప్పటికే వేములవాడ పట్టణంలో దక్షి ణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 150 కోట్ల నిధులు మంజూరు చేసిన విషయం తెలిసిందే.. నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమంతో పాటు నియోజకవర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు వసతులు కల్పించడానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..అడగగానే ఆయా దేవాలయానికి నిధులు మంజూరుకి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గ్రామ ప్రజలు, భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎపిజె. అబ్దుల్ కలాం రోడ్డు, హాజిపురా వద్ద బోర్డు పునరుద్దరణ కోసం వినతి

కోరుట్ల, ప్రభాతవార్త :



ఎపిజె. అబ్దుల్ కలాం రోడ్డు, 2వ వార్డ్ హాజిపురా వద్ద నాలుగు నెలల క్రితం జరిగిన స్కూల్ బస్సు యాక్సిడెంట్ కారణంగా దెబ్బతిన్న బోర్డు ఇంకా పునరుద్ధరణ చేయబడలేదని, అట్టి బోర్డు పునరుద్ధరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రవీందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బోర్డు ఈ ప్రాంతంలో రహదారి సూచనలు, గుర్తింపు కోసం చాలా ముఖ్యమైనదన్నారు. ఈ బోర్డులు పునరుద్ధరణ ఆలస్యం వల్ల స్థానికులకు, వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఈ బోర్డును వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అబ్దుల్ వాసిద్, కాంగ్రెస్ నాయకులుఅబ్దుల్ ముస్బిత్, ముజ్జు, తదితరులు పాల్గొన్నారు

## ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం...

**కోరుట్ల, ప్రభాతవార్త :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గార్డెన్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నిజామాబాద్ పార్లమెంటు విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి సీతక్క, ఎమ్మెల్సీ బల్మూరి వెంకటి, ప్రభుత్వ సలహాదారు మాజీమంత్రి షబ్బీర్ అలీ ఎమ్మెల్యేలు వేడుమ బొజ్జ మదన్మోహన్ రావు లు విచ్చేయగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శాలువాలతో సన్మానించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన హైదరాబాద్లో జరగబోయే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విచ్చేస్తున్నారని, కోరుట్ల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ నుండి అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో విచ్చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణగా మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, కొంతం రాజం, సత్యనారాయణ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## కోరుట్ల డిపోలో గ్యారేజ్ సిబ్బందికి శిక్షణ తరగతులు



కోరుట్ల టౌన్, ప్రభాతవాప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించుటకు వృత్తి నైపుణ్య శిక్షణలో భాగంగా ప్రస్తుతం ఉన్న పరిణామాలను, వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొనుటకు టీజీఎస్ఆర్టీసీ ఎం.డి సజ్జనార్ ఆదేశానుసారం మంగళవారం గ్యారేజ్ సిబ్బందికి """పవర్"""" శిక్షణ కార్యక్రమం డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి గ్యారేజ్ సిబ్బంది, గ్యారేజ్ సూపర్ వైజర్ లు హాజరు కాగా, డిపో మేనేజర్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్ మెన్ షాదిక్ అలీ అన్ని రకాల అంశాల పైన శిక్షణను ఇచ్చారు ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయ విశ్వవిద్యాలయంలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### నవోదయ విశ్వవిద్యాలయ భవన పనుల పరిశీలన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నవోదయ విద్యాలయ భవనము పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు. కోరుట్ల పట్టణంలో నవోదయ విశ్వ విద్యాలయం భవన పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి అధికారులకు ఆదేశించారు. కలర్, ఎలక్ట్రిసిటీ, వాటర్, డోర్స్ వేగవంతంగా పూర్తి చేయాలని పూర్తి చేసిన వెంటనే నవోదయ స్కూల్ యాజమాన్యం కు అప్పగించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి, కోరుట్ల తహసిల్దార్ కృష్ణ చైతన్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి కి పరామర్శ..

**భీమారం, ప్రభాతవార్త :**




భీమారం మండల కేంద్రంలో నేముల రాజు అనే వ్యక్తి కి బైక్ ఆక్సిడెంట్ లో చేతికి గాయం కావడంతో అట్టి చేతుకు ఆపరేషన్ అయ్యింది. కాగా ఆ యువకుని కుటుంబాన్ని గల్ఫ్ అడ్వైసర్ మెంబెర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బక్కూరి నరేష్, పెద్దిరెడ్డి స్వామిరెడ్డి, చెక్కపెల్లి సంజీవ్, ముంజ కిషన్, చెక్కపెల్లి శంకర్ తదితరులున్నారు..

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం మరియు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో.. జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన మరియు అటల్ పెన్షన్ యోజన అర్హులైన వారందరికీ నమోదు కొరకు దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వివిధ బ్యాంకు శాఖల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ రోజు ప్రారంభోత్సవ కార్యక్రమం తెలంగాణ గ్రామీణ బ్యాంక్, అల్లీపూర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రత భీమా పథకాలపై అవగాహన కల్పించి నమోదు చేసేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని తెలిపారు. జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకులు ప్రణాళికను అనుసరించి కార్యక్రమాలు నిర్వహించాలని నమోదులో జిల్లాను అగ్రగామిగా నిలపాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరూ భీమా కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఎల్సీ మధు సూదన్, టిజీబి





అల్లీపూర్ శాఖ అధికారులు సురేష్, శ్రీధర్, , సిఫెల్ కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్, నవీన్ కుమార్, మహేష్, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త



## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### -ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల (జూలై 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం గోపు ప్రకటనలో తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదే

-మాతా శిశు కేంద్ర సూపరింటెండెంట్ సుమన్ రావు

-సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో

జాతీయ వైద్య దినోత్సవం వేడుకలు.

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వైద్యుల పరిరక్షణ బాధ్యత ప్రజలదేనని,ప్రాణాలు పణంగా పెట్టి రోగులకు సేవలంధిస్తున్నామని మాతా శిశు కేంద్ర జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుమన్ మోహన్ రావు అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు కేంద్ర సూపర్ స్పెషాలిటీ ప్రభుత్వ ఆస్పత్రిలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ,ఆర్.ఎం.పి.,పి.ఎం.పి.శాఖల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశిష్ట సేవలు అందిస్తున్న మాతా శిశు కేంద్ర,మెడికల్ కాలేజీ,ఐ.ఎం.ఎ.అసోసియేషన్ డాక్టర్లను సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి.రాష్ట్ర అధ్యక్షుడు రాజా గోపాల్ చారి లు ఘనంగా సన్మానించారు. మాతా శిశు సూపరెండేంట్ సుమన్ మోహన్ రావు, ఆర్.ఎం.వో.లు డాక్టర్లు గీతిక,శ్రీపతి,విజయా రెడ్డి,నరేష్, మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్,ప్రొఫెసర్లు రఘు,ప్రవీణ్,అర్చన,శిల్ప,ప్రదీప్,స్రవంతి,సింధూజ,లను,ఐ.ఎం.ఏ.అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జి.హేమంత్,ప్రధాన కార్యదర్శి ఎశ్రీనివాస్ రెడ్డి,సంతోష్ రెడ్డి,ట్రెజరర్ సుధీర్,దంత వైద్యుడు డాక్టర్ హరి విక్రమ్ లను పట్టు శాలువాలతో,విశిష్ట సేవా పురస్కారాల్తో సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లు ప్రత్యక్ష దేవుళ్ళని,తెలంగాణను ఆరోగ్య తెలంగాణ మార్చడమే లక్ష ్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం హర్షణీయమన్నారు.మాతా శిశు కేంద్రం,ప్రభుత్వ ప్రాంతీయ వైద్య శాలల్లో, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ,ఐఎం.ఎ.ఆధ్వర్యంలో డాక్టర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు. జగి త్యాల జిల్లా మెడికల్. హబ్‌గా మారడంతో జిల్లా ప్రజలకి ప్రభుత్వం తరపున ఆరోగ్యశ్రీ కింద ఉచిత డయాలసిస్ సేవలు , 60 రకాల ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందజేస్తున్నారని డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ఆర్.ఎం.పి. అధ్యక్షుడు జి.రాజ్ గోపాల్ చారి,సీనియర్ సిటీజేన్స్ ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ, సంయుక్తకార్యదర్శి దిండిగాల విఠల్, మాతా శిశు కేంద్ర,డాక్టర్లు,మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు,నర్సింగ్ సిబ్బంది, వైద్య సిబ్బంది,సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎంపికైన గ్రామ సంఘం పదాధికారుల శిక్షణ కార్యక్రమం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో మండలం లోని ఆయా గ్రామాల్లో నూతనంగా ఎంపికైన గ్రామ సంఘం పదాధికారుల కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు సెర్ప్ఇందిరాక్రాంతి పథం యొక్క ముఖ్య ఉద్దేశలు లక్ష్యాలు, 25సంవత్సరాల్లో సాదించిన ప్రగతి తదితర అంశాలు ఇంకా ప్రస్తుతం చేస్తున్న కార్యక్రమాలు సెర్ప్ సిబ్బంది వి. ఓ. ఏ. ల విధులు బాధ్యతలు గ్రామ సంఘం యొక్క బాధ్యతలు గ్రామ సంఘం ద్వారా స్వశక్తి సంఘాల పర్యవేక్షణ పుస్తకాల నిర్వహణ కట్టుబాట్లు అమలు ఉత్తమ గ్రామ సంఘం లక్షణాలు మహాసభ అధికారాలు విధులు,ఇ. సి. విధులు బాధ్యతలు గ్రామ సంఘం పదాధికారులైన అధ్యక్షురాలు ఉపాధ్యక్షురాలు కార్యదర్శి సంయుక్త కార్యదర్శి కోశాధికారి విధులు బాధ్యతలు గ్రామ సంఘం సేవలు కమిటిల ఏర్పాటు గ్రామ సంఘం సహాయకుల విధులు బాధ్యతలు ఇందిరా మహిళశక్తి పథకం అమలు లక్ష ్యం తదితర అంశాల గూర్చి శిక్షణ ఇవ్వడం జరిగింది పాలమూరు జిల్లా కి చెందిన పాలమూరు మహా సమాఖ్య రిసోర్స్ పర్సన్స్ కే. శ్రీలత ఎస్. సుదరాణి ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ శిక్షణ తరగతులకు మండల ఎపియం వోదెల. గంగాధర్ సి. సి. పి. విద్యాసాగర్ సమాఖ్య అధ్యక్షురాలు దేశవేణి. గంగభవాని కార్యదర్శి జెమున కోశాధికారి సుమలత సిబ్బంది పద్మ సురేందర్ అశోక్ అన్ని గ్రామాల గ్రామసమాఖ్య పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 ఓటింగ్‌లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండల ఐకేపీ కార్యాలయం లో మంగళవారం రోజున గ్రామ సమాఖ్య అధ్యక్షులు సిబ్బంది కి ఏర్పాటు చేసిన సమావేశం లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ ఓటింగ్ గూర్చి జిల్లా ఎస్.బి. యం. జిల్లా కోఆర్డినేటర్ హరిణి మండల ఎపియం వి. గంగాధర్ అవగాహన కల్పించారు పరిశుభ్రత ర్యాకింగ్ లో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం గ్రామాల్లో పరిశుభ్రత గూర్చి సిటిజన్ ఫీడ్ బ్యాక్ గూగుల్ ప్లే స్టోర్ లో స్వచ్ఛ సర్వేక్షణ్ ఎస్ ఎస్ జి అనే అప్లికేషన్ ద్వారా తీసుకోవడం జరుగుతుంది అందులో భాగంగా జగిత్యాల జిల్లా లో కూడా ఎస్ ఎస్ జి2025 ఫీడ్ బ్యాక్ ఓటింగ్ లో జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని జిల్లాని ప్రథమ స్థానంలో ఉండేలా చూడాలని ప్రతి గ్రామంలో ఉన్న జనాభాలో కనీసం 10 శాతం ప్రజలు ఓటింగ్ లో



పాల్గొననే విదంగా చూడాలని యాప్‌లో 13 రకాల అడిగే ప్రశ్నలకు సరియైన విదంగా జవాబులు ఓటింగ్ ద్వారా తెలియజేయాలనీ కోరారు ఈ సమావేశంలో సి. సి. లు. పి. విద్యాసాగర్ బి. రవీందర్ పి. గంగారాం బి.మరియా జి. శ్రీనివాస్ అర్బన్ రూరల్ మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు డి. గంగభవాని యం. సత్తవ్వ ఇంకా పలువురు గ్రామ సంఘం అధ్యక్షు రాళ్ళు వి.ఓ. ఏ లు తదితరులు హాజరయ్యారు

## హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటిన తహసిల్దార్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జ్గగిత్యాల మండలం మోతె ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా ర్థులతో కలిసి జగిత్యాల తహసిల్దార్ రామ్మోహన్



మొక్కలు నాటారు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాధ్యతగా తీసుకోవాలని అన్నారు ఎంపీడీవో విజయలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సమగ్ర కుటుంబ సర్వే 2024 లో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలి

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 2024 సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే విధుల్లో పాల్గొన్న జిల్లాలోని ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్లు అందజేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి హకీమ్ కి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్ ) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినపల్లి ప్రసాదరావు లు మంగళ వారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఆయా మండలాల్లో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సంబంధిత అధికారుల ద్వారా వెంటనే అందజేయాలని కోరగా అడ్మినిస్ట్రేటివ్ అధికారి హకీమ్ గారు స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విద్యార్థుల చదువుకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**■శిథిలావస్థలో గల పాఠశాల కూల్చివేత పనుల పరిశీలన**

**■జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల చదువుకు ఇబ్బందులు లేకుండా చూడాలని,పక్కనే గల జూనియర్ కళాశాలలో తరగతి గదులు తాత్కాలికంగా ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. పట్టణంలో శితిలావస్థలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన కూల్చివేత పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తాత్కాలికంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలో అకామిడేషన్ ఏర్పాట్లను చేశామని,విద్యార్థులకు15



రోజులలో తాత్కాలికంగా భవన పనులు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్,తహసీల్దార్ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ మోహన్,ఎంఈఓ మేకల చంద్రశేఖర్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్స్ డే

మెట్‌పల్లి అర్బన్, ప్రభాత వార్త :



పట్టణంలో సాయి శ్రీనివాస్ హాస్పిటల్ యాజమాని చైర్మన్ డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్‌ను మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు డాక్టర్స్ డేను పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజాసేవే మార్గంగా వైద్య వృత్తిలో కొనసాగుతూ ఆర్థిక స్థితి బాగా లేని పేదవారికి ఉచిత వైద్య ని అందిస్తూ పలు రకాల వైద్య సేవలు చేస్తూ ఎన్నో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ బడుగు బలహీన వర్గాలకు మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నారు అని కృష్ణారావు శ్రీనివాసును అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్రోళ్ల నర్సక్క హనుమండ్ల యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజయ్య, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు కృష్ణ గౌడ్, హాస్పటల్ సిబ్బంది ఆవుట్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల వైద్యుడికి ఘనంగా సన్మానం..**

వైద్యం అంటేనే వృత్తిగా కాకుండా ప్రాణం నిలిపే బాధ్యతగా భావించే వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మెట్పల్లి పట్టణంలో గల అన్నమయ్య హాస్పిటల్ డాక్టర్ ముత్యాల వెంకటరెడ్డి ఎమ్మెస్ జనరల్ సర్జన్, స్టేట్ ఐఎంఏ వర్కింగ్ కమిటీ మెంబర్, గత 15 సంవత్సరాలు నుండి ప్రతి శనివారం అన్నమయ్య హాస్పిటల్ లో ఉచితంగా ఓపి సేవలు అందిస్తూ ఎంతోమంది పేదలకు సేవలు అందించిన డాక్టర్ వెంకట్ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, గురుకుల రాష్ట్ర కమిటీ మెంబర్, బీసీ నాయకులు కురుమ దేవయ్య, రాజ్ కుమార్, వీ రాజేష్, ముకిమ్, పవన్, మంగ, తదితరులు పాల్గొన్నారు.

**ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్‌కు ఘన సన్మానం**

మెట్‌పల్లి అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని రూరల్ ఆర్ఎం పి పి.ఎం.పి అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణ ప్రముఖ ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ కమిటీ మెంబర్, ఐఎంఏ మెట్పల్లి అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ ను ఘనంగా సన్మానం చేశారు. వారితోపాటు డాక్టర్ రవి, డాక్టర్ నిర్మల్ రెడ్డి,తదితర డాక్టర్లను ఆర్ ఎం పి పి.ఎం.పి మెట్టుపల్లి రూరల్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు గాజంగి రాజ మల్లయ్య,మండల అధ్యక్షుడు బండి శంకర్, ప్రధాన కార్యదర్శి జోగా నరసయ్య, ఇల్లెందుల సత్యనారాయణ, సదానందం,పరశ రాం,సామల గంగాధర్, మొగిలయ్య,గంగుల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వి.జి.ఆర్ జన్మదిన వేడుకల్లో బీసీ సంఘం నాయకులు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



సామాజిక తత్వవేత్త బహుజన సిద్ధాంతకర్త కాన్షీరామ్ సమకాలీకులు విజిఆర్ నారగోని 69వ జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లో మంగళ వారం జరుగగా..కోరుట్ల నియోజకవర్గ బీసీ సంఘం నాయకులు పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసంద ర్భంగా జన్మదిన వేడుకల్లో కోరుట్ల బీసీ సంఘం నాయకులు పాల్గొని విజిఆర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు తోగిటి అంజయ్య, చెన్న విశ్వనాథం, వనతడుపుల అంజయ్య,బీసీ సంఘం యువజన రాష్ట్ర కార్యదర్శి శికారి

# స్టేట్ బ్యాంక్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో బ్యాంకు 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం బ్యాంక్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగ బ్యాంకు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..స్టేట్ బ్యాంకు 70 సంవత్సరాలుగా ప్రజలకు,రైతులకు బ్యాంకు లావాదేవీలలో మా సిబ్బంది సహకరిస్తున్నారని, ప్రజలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏడిబి శాఖను ఆదరిస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ భోగ కిరణ్ కుమార్,క్యాషియర్ లు మనోజ్,సాయికిరణ్ గోపి కిరణ్,ప్రవీణ్,బ్యాంకు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# చిరు వ్యాపారులు కేటాయించిన స్థలంలో వ్యాపారం చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,**

**ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

చిరువ్యాపారులు, రోడ్లపై తోపుడు బండ్లు, ఇతరత్రా వ్యాపారం చేస్తూ రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని, కేటాయించిన స్థలంలో వ్యాపారం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ కోరారు. మున్సిపల్ కార్యాలయంలో స్ట్రీట్ వెండర్స్ (చిరువ్యాపారులు), మెప్మా ఆర్పీలతో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. పెద్దపల్లి పట్టణ ప్రజల సహకారంతో అన్ని వార్డులో, మెయిన్ చౌరస్తాలో, రోడ్లు, మురికి కాలువల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో వ్యాపారం రద్దీగా ఉన్న పరిసరాలను రెడ్, బ్లూ, గ్రీన్ జోన్లగా విభజించడం జరుగుతుందని అన్నారు. చిరువ్యాపారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి 50,000 తీసుకున్న రుణాలను చెల్లించి తిరిగి 1 లక్ష నుండి 5 లక్షల వరకు రుణాలు పొందవచ్చని అన్నారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ టిపిబిఓ కిరణ్, మెప్మా టిఎంసి స్వప్న, మెప్మా ఆర్‌పిలు, ఓబిలు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మొక్కల పెంపకానికి మహిళలు తోడ్పడాలి

**◆మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మొక్కల పెంపకం పట్ల మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ తోడ్పాటు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ పేర్కొన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలో ఉమెన్ ఫర్ ట్రీ..మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా మహిళలచే చెట్లను నాటి వాటిని సంరక్షి ంపజేయాలనే ఉద్దేశ్యంతో ఉమెన్ ఫర్ ట్రీ అనే కార్యక్రమం ద్వారా 15వ వార్డ్ లో చెన్నకేశవ ఆలయం ఏరియాలో పూల మొక్కలు,వివిధ రకాల మొక్కలను కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నాటడం జరిగింది.ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్షి ్మ,ఏఈ లు తిరువతి,దీపక్,ఆర్.ఐ అక్షయ్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,టీఎంసీ శివ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఐజేయూ ఎన్నికలు ఏకగ్రీవం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





ఇబ్రహీంపట్నం టియుడబ్ల్యూజె ఐజేయు మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవంగా జరిగాయి. మెట్‌పల్లి టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా, ఈ ఎన్నికలలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులుగా లోక రమణ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గూడ రమేష్, ప్రధాన కార్యదర్శిగా నేమూరి ఏసురత్నం, కోశాధికారిగా పసునూరి ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులుగా కల్లెడ వినోద్, సాల్వాల ప్రవీణ్, శ్రీపాద లింబాద్రి, గుమ్మడి లక్షీ ్మ నర్సయ్య గౌడ్ తదితరులున్నారు.

## ఎల్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

మెట్ పల్లి,ప్రభాతవార్త:


మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ ఆలయ ఒక రోజు హుండీ ఆదాయం లెక్కింపు మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎల్లమ ఆలయంలో వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన మొత్తం ఆదాయము రూ.34150/లు సమకూరినట్లు ఆలయ ఈఓ కాంతారెడ్డి తెలిపారు.ఈకార్యక్రమంలో దేవాదాయ శాఖ జగిత్యాల డివిజనల్ పరిశీలకులు ఎం.రాజ మొగిలి పర్యవేక్షణలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్ గుంటుక కేశవ్,మేత శారద, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని, బ్యాంకులో ఫ్రీజ్ అయి నగదు బాధితులకు అందేలా కృషి చేయాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా పోలీస్ కార్యాలయంలో సైబర్ వారియర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ సూచించారు .ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైన బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్లో నియమించబడ్డ సైబర్ వారియర్స్ సైబర్ నేరాలపై వచ్చే పిర్యాదులపై తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయాలని అన్నారు. సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. అనుకోని రీతిలో సైబర్ నేరానికి గురైతే ఖంగారు పడకుండా వెంటనే 1930 ఫోన్ నెంబర్ కు, ఎన్.సి.ఆర్.పి పోర్టల్ నమోదు చేయాలి,దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్ ని సంప్రదించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లలో సైబర్ వారియర్స్ కి ప్రత్యేకంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక ఫోన్ నెంబర్ అందజేయడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్లలో ఉన్న



సైబర్ వారియర్స్ కి అనుమానిత లింక్స్ విశ్లేషించడం, అలాగే సోషల్ మీడియా, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలపై దర్యాప్తు చేయడం వంటి వాటిపై వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. సైబర్ నేరగాళ్ళ వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని అన్నారు . డిజిటల్ అరెస్టులని కాల్స్ వస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందని, సైబర్ నేరగాళ్ళ వలలో పడకుండా ఉండటానికి అప్రమత్తతే ప్రధాన ఆయుధం అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సైబర్ సెల్ ఆర్. ఎస్.ఐ జునైద్, సైబర్ సెల్ సిబ్బంది, అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



## ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రిని కలిసిన గడ్డం నరసయ్య

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర్ రావు మంగళవారం హైదరాబాద్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ని చాంబర్ లో మర్యాదపూర్వకంగా సీనియర్ నాయకులు మాజీ పి సి సి కార్యదర్శి గడ్డం నర్సయ్య కలిశారు.



గడ్డం నర్సయ్య తో పాటు రాష్ట్ర రైతు నాయకులు నల్లమల వెంకటేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

## ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ ఇంటి నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు . సిపిఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో ఇసుక కొరత తీర్చాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత 15 రోజులుగా సిరిసిల్ల పట్టణంలో ఇందిరమ్మ ఇండ్లు , ప్రైవేట్ ఇంటి నిర్మాణాలకు ఇసుక అనుమతులు లేకపోవడంతో ఇండ్ల నిర్మాణాలు ఆగిపోయాయి అన్నారు . ప్రభుత్వ పనులకు ఇస్తున్న ఇసుక బ్లాక్లో నాలుగు వేల నుండి 5 వేలకు అమ్ముకుంటున్నారు . ఇసుక ట్రిప్పుల సంఖ్య పెంచాలని అలాగే ప్రైవేట్ ఇంటి నిర్మాణాలకు కూడా ప్రతిరోజు ఇసుక అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు . పట్టణంలోని పేద ప్రజల పైన అదనపు భారాన్ని తగ్గించినట్టు అవుతుంది ఇంటి నిర్మాణానికి సంబంధించి ఇతర ముడి సరుకుల ధరల్ని కూడా నియంత్రించాలి ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచెయ్యాలి మైనింగ్ అధికారులు దాడులను ఆపాలి పేదల



ఇంటి నిర్మాణాలకు అలాగే ప్రయివేట్ ఇంటి నిర్మాణదారులకు ఇబ్బందులు లేకుండా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం సిరిసిల్ల జిల్లా కమిటీగా తహసీల్దార్ కి వినతిపత్రం అందించడం జరిగింది అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, గణేష్, ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ, శ్రీరామ్ రమేష్ చంద్ర సిపిఎం సీనియర్ నాయకులు మిట్టపెల్లి రాజమల్లు, రాపెల్లి రమేష్, నక్క దేవదాస్, జిందాం కమలాకర్, బెజగం సురేష్, సిరిమల్లా సత్యం, కోలా శ్రీనివాస్, బింగి సంపత్ సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సై వేముల లక్ష్మన్ కు భాజపా నాయకుల సన్మానం

వీర్నపల్లి ప్రభాత వార్త:



వీర్నపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన ఎస్ఐ వేముల లక్ష్మణ్ ను శాలువాతో సన్మానించిన భాజపా నాయకులు కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్, పిట్ల నాగరాజు, భట్టు పిర్యా, బండారి మహేష్, బోడ వెంకటి తదితరులు ఉన్నారు

## జూనియర్ కళాశాలలో మెరుగైన బోధన అందించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ జూనియర్ కళాశాలలో మెరుగైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు . మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఇంటర్ విద్య పై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఎనరోల్ మెంట్, ఇంటర్ పరీక్షా ఫలితాలు, జూనియర్ కళాశాలలో మైనర్ రిపేర్, విద్యార్థుల సంక్షేమ కార్యక్రమాలు, పోటి పరీక్షల శిక్షణ, ఫైర్ సేఫ్టీ, ఇతర మౌలిక సదుపాయాలు తదితర అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 10 ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలో మొదటి సంవత్సరం 1777 అడ్మిషన్స్ సాధించడం లక్ష్యం కాగా 63!! 1116 మంది విద్యార్థులు ఎనరోల్ చేసుకోవడం జరిగిందని అన్నారు. జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్ , విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం 1కోటి 80 లక్షల రూపాయల మంజూరు చేసిందని, నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో అందించే విద్య నాణ్యత పెరగాలని అన్నారు. లెక్చరర్ సకాలంలో కళాశాలకు హాజరు కావాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన జరగాలని అన్నారు. .సిరిసిల్ల జిల్లాలో ఇంటర్ విద్య చాలా



వెనకబడిందని, మౌలిక వసతుల కల్పన పనులు, పరీక్ష ఫలితాలలో చాలా ఇంప్రూవ్ కావాలని అన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూనియర్ కళాశాలలో యాంటి డ్రగ్స్ కమిటీ ఏర్పాటు చేసి పోలీసుల సహకారంతో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు కెరియర్ కౌన్సిలింగ్ అందించాలని అన్నారు. జూనియర్ కళాశాలలో క్రీడలు ఆడుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు మెడిసిన్, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షల కోసం అందించిన ప్రత్యేక శిక్షణ కారణంగా మంచి ఫలితాలు సాధించారని, ఇదే స్ఫూర్తి ని కొనసాగించాలని అన్నారు. జూనియర్ కళాశాలలో విద్యార్థులందరికి పాఠ్య పుస్తకాలు, ఇతర పోటి పరీక్షల పుస్తకాలు , టెన్నిస్ కోర్ట్ టేబుల్ టెన్నిస్ క్యారం బోర్డులు చెస్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు . విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆ రూట్ లలో కాలేజీ సమయాలకు అనుగుణంగా బస్సులు నడిచేలా ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీనివాస్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..తంగళ్ళపల్లి మండల ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కమిటీని జిల్లా గౌరవ బొల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా చందా భాస్కర్ ఉపాధ్యక్షుడిగా బండి మల్లేశం, చింతలపల్లి శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శిగా భేండం పవన్ రెడ్డి, కోశాధికారిగా అలువల పూర్ణచందర్,సహాయ కార్యదర్శులుగా లేగల యాదగిరి,ప్రభుదాస్,ఆనంద్, మహేష్,గంగారెడ్డి,గౌరవ సలహాదారులుగా ఆసాని శ్రీకాంత్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ట్రాక్టర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ నూతన కమిటీ ట్రాక్టర్ యూనియన్ సభ్యుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. యూనియన్ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు.నూతనంగా ఎన్నికైన యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా జాతీయ వైద్యుల దినం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రములో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రములో ఉన్న పల్లె ధవాఖానాలో వైద్యురాలు జీవన జ్యోతిని సిబ్బంది ఘనంగా సత్కరించి, శాలువాతో సన్మానించారు. అనంతరం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ సమాజములో వైద్య వృత్తికి ఉన్న గౌరవం చాలా గొప్పదని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడములో ఉన్నంత సంతృప్తి మరెక్కడా లభించదన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈవో వెంకట రమణ ప్రసాద్, పిహెచ్ ఎన్ తారాభాయి, సూపర్ వైజర్ జవహర్, శోభారాణి, ఎల్ టి గిరిధర్, శారద, సుజాత, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.



## గుండెపోటుతో రైతు మృతి..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం భరత్ నగర్ గ్రామానికి చెందిన చిట్యాల సురేందర్ అనే రైతు గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే సురేందర్ గ్రామంలో వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో సురేందర్ గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీరు,మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది. మృతునికి భార్య కళ, కొడుకు, కూతురు ఉన్నారు. ఈ నిరుపేద రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాజారాంపల్లి వార సంత... అసౌకర్యాల చింత

⊙ లక్షల్లో ఆదాయం ఉన్నా ..సౌకర్యాలు శూన్యం
⊙ కొరవడిన మౌలిక సదుపాయాలు
⊙మహిళలకు కరువైన శౌచాలయాలు(మూత్రశాలలు)
⊙ట్రాఫిక్ రద్దీతో వ్యాపారులు, వినియోగదారుల అవస్థలు

ఎండపల్లి, ప్రభాతవార్త:







వారసంత వేలంపాట ద్వారా పంచాయతీకి లక్షల్లో ఆదాయం వస్తున్న వ్యాపారులకు కనీసం తాత్కాలిక వస్తు సముదాయం కల్పించక పోవడంతో వ్యాపారులు, విక్రయ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజారాం పల్లిలో ప్రతి మంగళవారం వార సంత నిర్వహిస్తుంటారు, మండల వాసులే కాక సరిహద్దు గ్రామాలు అలాగే జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల, జిల్లాల ప్రజలు ఈ సంతలో నిత్యవసర సరుకులు కొనుగోలు చేస్తుంటారు. వారసంతా అంటే ఎంత పేరు ప్రఖ్యాతి కలిగినది, మేలురకం పశువులు, నాణ్యమైన కూరగాయలు ఈ సంతలో లభిస్తాయని వినియోగదారులు నమ్మకంతో ఈ వార సంతకు వస్తారు, అలాంటి వారసంత ద్వారా గ్రామ పంచాయతీకి లక్షల్లో ఆదాయం వస్తుంది ప్రతి ఏటా వేలంపాట నిర్వహిస్తారు, వేలంపాట ద్వారా లక్షల్లో పంచాయతీ కి ఆదాయం గడుస్తున్నా ఈ వారపు సంత నిర్వహించే స్థలంలో తాత్కాలికంగా మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు.ఎండ కాసిన వర్షం పడిన వ్యాపారులు తీవ్ర ఆవస్థలు పడుతున్నారు, కొందరు వ్యాపారులు సొంత డబ్బుతో తాత్కాలికంగా తాటాకు పాకలు వేసుకొని వ్యాపార కార్యక్రమాలు సాగిస్తున్నారు, మిగిలిన వారు ఆరు బయట ఎండలోనే రోడ్డు కిరువైపులా దుకాణం పెట్టి విక్రయాలు సాగిస్తున్నారు , కూరగాయల సంత నిర్వహించే ప్రదేశంలో ఒకవైపు పాపులు ఒకవైపు సంత మధ్యలోంచి రహదారి ఉండడంతో సంతకు వచ్చే వినియోగదారులు వ్యాపారులకు ఇక్కట్లు తప్పడం లేదు. వార సంత జరిగే ప్రదేశంలో రాష్ట్ర రహదారికి అనుకోని ఎక్కడ శౌచాలయాలు లేకపోవడం తో మహిళల పరిస్థితి అగమ్య గోచరంగా తయార య్యింది. మధ్యాహ్న సమయంలో పశు వారసంత ప్రదేశంలో అలాగే సాయంత్రం సమయంలో కూరగా యల వారసంత ప్రదేశంలో ట్రాఫిక్ సమస్య తత్తతోంది ,వారపు సంత ద్వారా ఆదాయం పొందుతున్నారు తప్ప మౌలిక సదుపాయాలు కల్పనపై దృష్టి పెట్టడం లేదని వ్యాపారులు వినియోగదారులు విమర్శిస్తున్నారు,మండల ప్రజలే కాకుండా మూడు జిల్లాల ప్రజలు నిత్యసరుకుల కొరకు ఈ సంతపై ఆధారపడుతున్నారు,,ఇప్పటికైనా అధికారులు స్పందించి పశువుల, కూరగాయలవారపు సంతలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు,

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పేదల కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. మండలంలోని నరసయ్య పల్లె , శివారు గ్రామం గాంధీనగర్ లో మంగళవారం ఇందిర ఇండ్లకు ముగ్గులు పోశారు. 33 లక్షల రూపాయల నిధులతో పలు సిసి రోడ్లకు, మహిళ భవనం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. నరసయ్యపల్లి, గాంధీనగర్, బొంతకుంటపల్లి, దుబ్బపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రొసీడింగ్స్ ను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రెండు లక్షల రూపాయల రుణమాఫీ, తిరిగి రుణ సదుపాయం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి 10 లక్షలకు పెంపు, కటింగులు లేకుండా వడ్ల కొనుగోల్లు, సన్న వడ్లకు 500ల చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందజేస్తున్నట్టు చెప్పారు. సంవత్సరంన్నర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలను చేపట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత ముందుకు తీసుకువెళ్లే వీలుంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నిలబెట్టే అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బషీర్, ఎంపీడీఓ దివ్య దర్శన్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు ,దనాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, జానీ, తిరుమల్ రావు, పన్నాల రాములు,వేగోళం అబ్బయ్య గౌడ్, సందీప్ రావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

### -జగిత్యాల ఎస్ఇ సుదర్శనం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తానని జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ సుదర్శనం అన్నారు. మంగళవారం జిల్లా విద్యుత్ ఎస్ఇ సుదర్శనం విద్యుత్ కార్మిక సంఘం టీఆర్వీకెఎస్ యూనియన్ కలిసింది. వివిధ కార్మికుల సమస్యలపై ఎస్ఇ చర్చించి సానుకూలంగా స్పందించారు. సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు వేణు, జిల్లా కార్యదర్శి రాజావీర్,జిల్లాలోని జగిత్యాల, మెట్పల్లి డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, మధు, దేవరాజు, శ్రీధర్ సిటీ సర్కిల్ అధ్యక్షులు సతీష్, కార్యదర్శి చంద్రశేఖర్, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## పారమితలో ఘనంగా

# డాక్టర్స్ డే వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్, మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలల్లో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స కరీంనగర్ కి చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని వారి అమూల్యమైన సలహాలను అందించారు. ప్రాణాపాయ స్థితిలోనున్న వారిని కాపాడడమే డాక్టర్ల ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ప్రముఖ నేత్ర వైద్యనిపుణులు డాక్టర్ శ్రీలత, విద్యార్థులకు హెల్త్ క్యాంప్ నిర్వహించి, నేత్ర పరీక్షలు నిర్వహించి వారికి తగిన సూచనలు,సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వైద్యులను ప్రశంసించి, వారిని ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు మాట్లాడుతూ వైద్యుల సేవలను గుర్తెరిగిన పూర్వీకులు వైద్యో నారాయణో హరి అన్నారని తెలిపారు.అంటే వైద్యులు దేవునితో సమానమని , వారి సేవలు అనన్యమైనవని,రోగిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారి బాగు కొరకు నిరంతరం శ్రమించే వారు నిజంగా దైవ స్వరూపులన్నారు. ప్రసాదరావు వైద్యులందరికీ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అనూకర్ రావు, రశ్మిత, ప్రసూన, రమణ, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయ కర్తలు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాలువ ఇలా .. నీరు పారేది ఎలా!

■ధ్వంసమైన నీటి పారుదల కాలువ కల్వర్టు
■పట్టించుకోని అధికారులు

ప్రభాతవార్త కోనరావుపేట:

శీతలావస్థలో చేరుకున్న కాలువ పంట పొలాలకు నీరు అందేది ఎలా మరమ్మతులుచేయాలంటున్నరైతులఆవేదన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి మూలవాగు ప్రాజెక్టు ఆయకట్టు ద్వారా2500ఎకరాలకుసాగునీరువ్యవసాయానికిఅందుతుంది.అందులో కుడి కాలువ ద్వారా సుమారు 1500 ఎకరాలకునీరుఅందుతుంది.అందులోని 7వ, నంబర్ ఉపకాలువ వద్ద ఉన్న సాగు నీరు అందించే కాలువ వద్ద ఉన్న కల్వర్టును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని, ఆది సగభాగం కంటే ఎక్కువ కూలి ఉండగా ఆది కాలువలో కొంత భాగం పడగా మిగతాది సాగు నీటి కాలువలో పడితే 7,8,9వ నంబర్ కాలువల ద్వారా వ్యవసాయ భూములకు సాగు నీరు అందకుండా పోతుంది. వరినారు పోసే సమయం ఆసన్నమైందని,ఇట్టి విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పటించుకోవడం లేదని,ఈ కల్వర్టు ధ్వంసంతో అటువైపు వెళ్లే రైతులకు,ట్రాక్టర్ వాహనాలకు త్రోవ ప్రమాదకరంగా ఉందని,ధ్వంసమైన కల్వర్టు సిమెంట్ దిమ్మె తో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ధ్వంసమైన కల్వర్టుకు కారణాలు తెలుసుకొని చర్యలు తీసుకోవాలని, దానితోపాటు మరమ్మతు చేపించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సాగు వేళ.. ఇబ్బందికర పరిస్థితి..రైతులు ఇప్పటికే సాగు కోసం సిద్ధ మయ్యే పరిస్థితి.. ఇదే సమయంలో కల్వర్టు ధ్వంసం రైతులను ఇబ్బందుల్లోకి నెట్టింది.. వరి నాట్లు వేసే సమయం ఆస న్నమైందని, ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పటించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. కల్వర్టు ధ్వంసంతో అటువైపు వెళ్లే రైతులకు, ట్రాక్టర్ వాహనాలకు దారి ప్రమాదకరంగా ఉందంటున్నారు. ధ్వం సమైన కల్వర్టు సిమెంట్ దిమ్మెతో ప్రమా దం జరిగే అవకాశం ఉందని, ధ్వం సమైన కాలువను మరమ్మత్తుచేయించాలని రైతులు వరి నాట్లు వేస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఈ కాలువను మరమ్మత్తు చేపించి రైతుల పంట పొలాలకు సాగునీరు అందేలా చూడాలని గ్రామ రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు



# పారిశుధ్య పనులను తనిఖీ చేసిన కమిషనర్

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:



ఖాళీ స్థలాలు,రోడ్లపై వర్షం నీరు నిలువకుండ పారిశుధ్య అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్యంలో భాగంగా మంగళవారం నగరంలో పర్యటించారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న చిరు జల్లుల నేపథ్యంలో పారిశుధ్య పనులు మెరుగ్గా చేసేందుకు అధికారులు సిబ్బంది కి సలహాలు, సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అలుగునూరు ప్రాంతంలోని డ్యాం ఆనకట్ట సమీపంలో నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ప్రకృతి వనంలో నర్సరీని సందర్శించి పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న పలు రకాల మొక్కలను పరిశీలించి... వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగరపాలక సంస్థ ద్వారా చేపట్టబోయే వన మహోత్సవంకు మొక్కలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, హరితహారం సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేయాలన్నారు. నగరంలో ఎక్కడ చెత్త కనిపించకుండా పరిశుభ్రంగా ఉంచడంతో పాటు రోడ్లు ఖాళీ స్థలాల్లో నీరు నిలువకుండ చర్యలు తీస్కోవాలన్నారు. వర్షం నీరు నిలువకుండ ఎప్పటికప్పుడు డ్రైనేజీల్లోకి మల్లించాలన్నారు. డ్రైనేజీ కన్వర్టర్ జంక్షన్ల వద్ద చెత్త, చెదారం తొలగించి... డ్రైనేజీల్లో నీరు సులువుగా వెల్లేలా చూడాలన్నారు. ప్రధానంగా డ్రైనేజీల్లో సిల్ట్ లేకుండా తొలగించాలన్నారు. వర్షకాలం సీజన్ ప్రారంభం అయింది, డివిజన్ల వారిగా పరిశుభ్రతా పనులు మెరుగ్గా చేయాలని కోరారు. దోమల లార్వాలు పెరగకుండా నీటి గుంటలను తొలగించడంతో పాటు దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. డివిజన్ల వారిగా దోమలు పెరగకుండా స్ప్రే, ఫాగింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలని....నీరు నిలువ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేసేలా చూడాలన్నారు. ప్రధానంగా సీజనల్ వ్యాదులు రాకుండ చర్యలు చేపట్టాలన్నారు. విలీన గ్రామాల డివిజన్ల తో పాటు ట్రైబల్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి.... పారిశుధ్య పనులు మెరుగ్గా చేయాలన్నారు. పారిశుధ్య పనుల విషయంలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తప్పక స్వీకరించి... సంబంధిత ప్రదేశాలను విజిట్ చేయాలన్నారు. వచ్చిన ఫిర్యాదు ప్రకారం వెంటనే సమస్యను పరిష్కరించేలా చూడాలని కోరారు. డిజాస్టర్ అధికార సిబ్బంది సిద్దంగా ఉండాలని, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీస్కోవాలని కోరారు. అంతే కాకుండా వన మహోత్సవ కార్యక్రమానికి మొక్కలను సిద్దంగా ఉంచాలని... మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించి వివరాలు అందించాలన్నారు. నగరంలో ప్రధాన రహదారుల్లో వర్షం నీరు నిలువకుండ చర్యలు తీస్కోవాలని ఆదేశించారు. వర్షం నీరు డ్రైనేజీల్లోకి వెల్లె విధంగా ఫుట్ పాత్ దిగువ బాగంలోని నాలలను తెరిచి ఉంచాలని కోరారు. నగరంలో అన్ని ప్రధాన రహదారుల్లో డివైడర్లు మీడియంలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వాటి సుందరీకరణ పనులు చేయాలని ఆదేశించారు. వర్షకాలంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహారించాలని... నగర ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్యం,ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# రెనే హాస్పిటల్ లో ఘనంగా వైద్యుల దినోత్సవం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



జాతీయ వైద్యుల దినోత్సవాన్ని కరీంనగర్ రెనే హాస్పిటల్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. మొదట జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ లాంటి పట్టణంలో హైదరాబాద్ కు ఏ మాత్రం తీసిపోకుండా అత్యాధునిక వసతులతో రెనే హాస్పిటల్ ను స్థాపించి విజయవంతంగా నిర్వహించడం అనేది ప్రో.డా.బంగారి స్వామి, డా. బంగారి రజనీ ప్రియదర్శిని నిబద్ధతకు నిదర్శనం అని తెలిపారు. సుమారు 400 మంది ఉద్యోగులు ఇక్కడ పనిచేస్తున్నారని, కోవిడ్ సమయంలో ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వైద్యుల గొప్పతనాన్ని ఈ సమయంలో అందరూ గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత అని అన్నారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ పట్టణం వైద్య రంగానికి తలమానికంగా ఉండాలన్నారు. నరేందర్ రెడ్డి వైద్యులను సత్కరించి, జ్ఞాపికలను ప్రధానం చేశారు. ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రెనే హాస్పిటల్ లో పేషెంట్ లకు అవసరమైన ఎటువంటి అత్యాధునిక సదుపాయాలు కల్పించడంలో ముందు ఉంటామని తెలిపారు. ఈ మధ్యనే క్యాన్సర్ పేషంట్స్ గురించి పెట్ సిటి స్కాన్ కూడా ప్రారంభించామన్నారు.రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్మన్ డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ వైద్యులు రోగులకు సేవతో పాటు తమ వ్యక్తిగత ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డా.మునిష్, మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, డా.రవి కుమార్, డా.నిఖిల్ లక్ష్మణ్, డా.కృష్ణా రెడ్డి, డా.సంతోష్, డా.సునీల్ రెడ్డి, డా.ఫర్హానాజ్, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా నిజాంబాద్ పార్లమెంటు స్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం లో మంత్రివర్యులు సీతక్క,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు షబ్బీర్ అలీ,ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్,జహీరాబాద్ ఎంపీ సురేష్ సెట్కార్ ల తో కలిసిపాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . నిజామాబాద్ జిల్లా కేంద్రానికి మొదటి సారి విచ్చేసి విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన పంచాయతీ రాజ్,




గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క ని కలిసి స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మి కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ఆధ్యాత్మిక కార్యక్రమాల తోనే ప్రజలలో భక్తి భావాలు పెంపందుతాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో ఇస్కాన్ మెట్పల్లి వారి ఆద్వర్యం లో మంగళవారం జగన్నాధ రథ యాత్ర ప్రారంభం సందర్భంగా జగిత్యాల రోటరీ క్లబ్ వద్ద పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. మాట్లాడుతూ సామాజిక సమగ్రతను పెంపొందించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి, శాంతి, సమన్వయ భావాలను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు అడువల లక్ష్మణ్,చెట్పల్లి సుధాకర్,డిష్ జగన్,శివ కేసరి బాబు,దుమాల రాజ్ కుమార్, కుసరి అనిల్,పిట్ట ధర్మరాజు, భోగ చిన్న జి ఆర్,కత్రోజ్ గిరి,రంగు మహేష్,పోతునుక మహేష్, రవి శంకర్,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## అపోలో రీచ్ హాస్పిటల్‌లో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



కరీంనగర్ అపోలో రీచ్ హాస్పిటల్ లో డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో రావు స్కూల్స్ విద్యార్థులు పాల్గొని అపోలో రీచ్ హాస్పిటల్స్ వైద్య బృందానికి శుభాకాంక్షలు తెలిపినట్లు హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది.స్కూల్స్ విద్యార్థులు ఆరోగ్యంపై వారి సందేహాలను డాక్టర్లచే నివృత్తి చేసుకోవడం జరిగింది. అపోలో రీచ్ హాస్పిటల్స్ పరిపాలన అధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్, వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంట్లోకి చేరిన మురుగు నీరు..

### గతంలో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకొని వైనం

సారంగాపూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూర్ గ్రామపం చాయతీ పరిదిలో ఎస్సి కాలనీ మెయిన్ రోడ్డు ప్రక్కకి సౌడ మల్ల రాజలింగం, లక్ష్మి ఇల్లు వర్షం నీరుతో కుంట ను తలపిస్తుంది గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కార ణంగా ఇంటిదగ్గర వర్షపు నీరు నిలువ ఉండిపోయి వ్యర్థపు నీరు ఇంట్లోకి వచ్చి చేరింది. ఇంట్లో చెరడంవలన వారు బైటకు వెళ్ళలేని దుస్థితి లో బిక్కు బిక్కు మంటూ ఇంటిలో ఉండవలసిన పరిస్థితి లేదన్నారు ఇంటి ముందు మొత్తం ఊరికి సంబదించిన మురుగు నీరు, నిలువ ఉన్న వర్షంతో పాటు కాలువ లో మురుగు నీరు చేరుట వలన విషజ్వరాలు మలెరియ డెంగ్యూ బారిన పడే ప్రమాదం ఉంది. కోంత మంది వర్షం నీళ్ళు వేళ్ళ కుండా కాల్వర్ట్ కు అడ్డు కట్ట వేయడం, వారినిఅడ్డుగ ఉన్న వాటిని తోలగించమని వెడుకున్న కానీ తోలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని గురించి గతం లో ఎన్నిసార్లు ప్రజాప్రతినిదులు, గ్రామ పంచాయతీ అధికారుల కు చెప్పిన పట్టించుకున్న నాథుడే లేరన్నారు ఈ సమస్యకు తగిన పరిష్కారాన్ని చూపాలని అన్నారు.

## ఘనంగా జగన్నాథుని రాథోత్సవం

సారంగాపూర్ ప్రభాత వార్త:


సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో జగన్నాథుని రథోత్స్నవ మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈశాన్య భాగంలో జగన్నాథ గుట్టగా చెప్పబడే (నీలాచల) కొండ పైన స్వయం భూ గా వెలసి కొలువై ఉండి, చుట్టు ప్రక్కల గ్రామాలకు ఆరాధ్య దైవంగా భక్తుల కోరికలు తీర్చే కల్పతరువుగా శ్రీ జగన్నాథుడు నెలసి యున్నాడు. ఈ జగన్నాథుడి అనుగ్రహం వలన నానా రకాలైన ఇతిబాధలు (ఆరోగ్య, వివాహం, సంతానము, వ్యవసాయ, విద్య, ఉద్యోగము, వ్యాపార, విదేశాగమనం మొదలు అనేక సమస్యలను) తీరుస్తూ ఇలవేల్పుగా వేంచేసి యున్నాడు . అని గ్రామస్తుల నమ్మకం జగన్నాథస్వామి యొక్క బ్రహ్మోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు మంగళవారం రోజున (రథోత్సవం) ఘనంగా నిర్వహించారుఉదయం ప్రాతఃకాల ఆరాధన, బాలభోగ నివేదన, యాగశాలలో నిత్య హోమము, యాగశాల బలి, మహా పూర్ణాహుతి. బలిహారణం, చక్రతీర్థోత్సవం, ఆరగింపు, హారతి, తీర్థప్రసాద గోష్టి. పూజ కార్యక్రమాలు నిర్వహించారు సాయంత్రం విష్ణు సహస్ర నామ పారాయణం, శ్రీ పుష్ప యాగం, ద్వాదశారాధన, ధ్వజపట అవరోహణ, దేవతోద్వాసన, సప్తర్థములు, ఏకాంత సేవ, మంగళాశీర్వచనము, ఋత్విక్ సన్మానము పూజ కార్యకమాలు నిర్వహించారు అర్చకులు శ్రీనివాస చార్యులు, రామాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి.. మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని, మహిళ సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలిని ఆర్థికంగా ఎదుగేందుకు మున్సిపల్, మెప్మా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సూచనలు చేస్తుందని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్పిలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆర్పిలకు కేటాయించిన సంఘ సభ్యులను ఎదైన యూనిట్‌ను నెలకొల్పే విధంగా ఆలోచన చేయాలని కమీషనర్ అయాజ్ అదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మున్సిపల్ పరిదిలో కొన్ని యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందులో ముఖ్యంగా దోబి, వాటర్ ప్లాంట్ వంటి యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు చెత్త సేకరణలో భాగస్వాములు కావాలని, చెత్త సేకరణలో ప్రతి ఆర్పి ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణపై అవగాహన కల్పించాలని, తడి చెత్త, పొడిచెత్త వేరు చేస్తూ మున్సిపల్ వాహానానికి అందించాలన్నారు. చెత్తను బయట పడేయకుండా మున్సిపల్ వాహానానికి అందించేలా ఆర్పిలు సంఘ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. హోం కంపోస్టు తయారీ ప్రతి ఆర్పి ఐదుగురి చొప్పున ఇంటి వద్దనే హోం కంపోస్టు చేసేలా చూడాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సంఘ సభ్యులకు ఉపయోగపడే విధంగా బర్తన్ బ్యాంకు ఏర్పాటు చేసినట్లు కమీషనర్ తెలిపారు. ప్రతి సంఘ సభ్యురాలు బర్తన్ బ్యాంకును ఉపయోగించుకునేలా చూడాలన్నారు. మహిళల వల్లనే ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించవచ్చని, మున్సిపల్ మార్పులో ప్రతి మహిళ భాగస్వామ్యం ఉండాలని ఆయన అన్నారు. సంఘంలో ఉన్న వారికి లోన్ ఇప్పించడం, సంఘంలో లేని వారిని గుర్తించి, సంఘం ఏర్పాటు చేయాలన్నారు. వీధి వ్యాపారులను సిఐజి గ్రూప్‌గా ఏర్పాటు చేసి వారికి లోన్ అందించేలా ప్రతి ఆర్పి పనిచేయాలన్నారు. 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఆర్పి లోన్ ఇప్పించడం, లోన్ కట్టని వారిని గుర్తించి వాటిని రికవరీ పూర్తి చేయడం, సంఘంలోని లేని వారిని సంఘంలో చేర్చడం వంటి కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఇంచార్జి టిఎంసి మల్లీశ్వరి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సదానందం, ఇన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సిఎల్‌ఆర్పిలు జ్యోతి, మంజుల, టిఎల్ఎఫ్‌ఆర్పి సరళలతో పాటు పలువురు ఆర్పిలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

-- ఎడ్ల రమేష్

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ఈనెల 9వ తేదిన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, ఆశ వర్కర్స్ యూనియన్, హమాలి వర్కర్స్ యూనియన్ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 9న హుజురాబాద్ పట్టణ కేంద్రంలో సమ్మెను పురస్కరించుకొని కార్మికులు ర్యాలీ ఘనంగా నిర్వహించాలని అన్నారు. శతాబ్ద కాలంగా భారత కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని, దీన్ని నిరసిస్తూ జులై 9 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని జాతీయ కార్మిక సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపు నిచ్చాయని అన్నారు. కోడ్స్ అంటూ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుందని, కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు. ఉద్యోగ, ఉపాధి భద్రత కోల్పోతారని, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు. 4 లేబర్ కోడ్స్ వెంటనే రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, ఔట్ సోర్సింగ్, ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్, అప్రెంటిస్, ట్రైన్ లు వంటి రూపాలతో వివిధ పథకాల కింద పని చేస్తున్న కార్మికులు ఎవరిని క్యాసువలైజ్ చేయరాదని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. కనీస పెన్షన్ రూ. 9,000 ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గిట్ల ముకుంద రెడ్డి, జిల్లా కోశాధకారి జి. రాజేశం, జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, సిఐటియు జిల్లా నాయకులు కదిరే రమేష్, పళ్ళ తిరుపతి, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు అజ్జు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువ వికాసం పేరుతో యువతను మోసగించిన ప్రజా ప్రభుత్వం



**వీణవంక, ప్రభాత వార్త:** రాజీవ్ యువ వికాసం పేరుతో యువతను, నిరుద్యోగులను ప్రజా ప్రభుత్వము మోసగించిందని బిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు వొల్లాల శ్రీకాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలల గడుస్తున్న ఇదిగో అదిగో పథకాలని యువత, నిరుద్యోగులను మోసం చేస్తూ ప్రభుత్వం పబ్బం గడుపుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువ వికాసం కోసం దరఖాస్తులు స్వీకరించి ఎంపిక చేసిన అభ్యర్థులకు ఏ ఒక్కరికి రూపాయి ఇవ్వని ప్రభుత్వం నిరుద్యోగ, యువతకు జేబులు చిల్లుబడ్డాయని అన్నారు. వెంటనే ప్రభుత్వం హామీలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేసి నిధులను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

## ఇసుక లారీల డ్రైవర్ల ధర్నా...

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి మానేరు ఇసుక రీచ్ వద్ద మంగళవారం తమకు ఐదు రోజుల నుండి లోడ్ చేయకుండా కేవలం డబ్బులు ఇచ్చిన వారికే సిబ్బంది లోడ్ చేయిస్తున్నారని, డబ్బులు ఇవ్వని వారిని పట్టించుకోవడం లేదని లారీల డ్రైవర్లు నిరసనకు దిగి ధర్నా చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడుతూ మేము ఆన్‌లైన్ లో ఇసుకను బుక్ చేసుకునే ఇక్కడికి వచ్చి మూడు రోజులుగా ఇసుక లోడింగ్ చేయకపోవడంతో అన్నాపానీయాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డ్రైవర్లు కోరారు.

## ఈ నెల 6న హుజురాబాద్- మేడారం, రామప్పకు ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిఎం వెల్లడి.



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పవిత్ర పుణ్యక్షేత్రం మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ, రామప్పలోని వెయి స్థంబాల గుడి, లక్నవరం, మల్లూరు నర్సింహస్వామి ఆలయానికి ప్రయాణికుల విజ్ఞప్తుల మేరకు హుజురాబాద్ డిపో నుండి సూపర్ లక్సరీ బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6న ఉదయం 5గంటలకు హుజురాబాద్ బస్సు స్టేషన్ నుండి బయలు దేరి మేడారం, రామప్పలో దర్శనం చేసుకుని, లక్నవరం మల్లూరి నర్సింహస్వామి ఆలయంలో దర్శనం చేసుకుని, సాయంత్రం 6గంటలకు హుజురాబాద్ బస్సు స్టేషన్ చేరుకుంటుందని డిఎం రవీంద్రనాథ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సూపర్ లక్సరీ బస్సుకు చార్జీ పెద్దలకు 800, పిల్లలకు 500 రూపాయలుగా నిర్ణయించబడిందని ఆయన తెలిపారు. అడ్వాన్స్ బుకింగ్ కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని డిఎం కోరారు. 9959225924, 9704833971, 9247159535, 9177324963 నెంబర్లకు అన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందని, ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఎం రవీంద్రనాథ్ పేర్కొన్నారు.

## వన మహోత్సవం పై సమీక్ష సమావేశం



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే వన మహోత్సవం, వెబ్ సైట్ లో వచ్చిన మార్పుల పై సమీక్ష సమావేశం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిడి కృష్ణ, మూడు మండలాల ఎంపిడిఓ లు భీమేష్, శ్రీధర్, పుల్లయ్య, మూడు మండలలకు చెందిన ఎంపిఓ లు, ఏపిఓ లు, టెక్నికల్ అసిస్టెంట్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు హాజరయ్యారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** ఈనెల 3వ తేది నుండి 7వ తేది వరకు హుజురాబాద్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు, ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జయపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని నిరుపేదలకు ఎలాంటి నేత్ర సమస్యలు ఉన్న బాగు చేయాలని సదుద్దేశంతో శంకర కంటి ఆసుపత్రి జిల్లా అంధత్వ నివారణ సంస్థ జయన్న ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈనెల 3వ తేది గురువారం జూపాక, 4వ తేది శుక్రవారం సిర్సపల్లిలో, 5వ తేది శనివారం పోతిరెడ్డి పేటలో, 7వ తేది సోమవారం చెల్పూర్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. నేత్ర సమస్యలున్న వారు తమ ఆధార్ కార్డు తీసుకొని రావాలని, పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందిస్తామని, అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని ఆయన అన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జమ్మికుంటలో కార్మికుల సత్తా చాటాలి



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలో బజారు హమాలి వర్కర్స్ యూనియన్, ట్రాన్స్ పోర్ట్ హమాలి వర్కర్స్ యూనియన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ విస్తృత స్థాయి సమావేశంలో సిఐటియు జిల్లా నాయకత్వం హాజరై జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా జమ్మికుంట పట్టణంలో కార్మికుల సత్తా చాటాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గిట్ల ముకుంద రెడ్డి మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. ఉద్యోగ భద్రత, ఉపాధి భద్రత కోల్పోతారని, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుందని కార్మిక సంఘాలు భావించాయి. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జమ్మికుంట పట్టణంలో కార్మికులు పెద్ద ఎత్తున హాజరై కార్మికుల సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా కోశాధకారి రాజేశం, జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్, ట్రాన్స్ పోర్ట్ హమాలి వర్కర్స్ యూనియన్ నేత జక్కుల రమేష్, బజారు హమాలి వర్కర్స్ యూనియన్ నేత ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి మండల అధ్యక్షుడిగా పల్లెర్ల శ్రీనివాస్ నియామకం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** తెలంగాణ జనసమితి పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షుడిగా పల్లెర్ల శ్రీనివాస్ ని నియమిస్తున్నట్టు తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ మోరే గణేష్ తెలిపారు. తెలంగాణ జన సమితి యువజన విభాగంలో చురుకుగా పాల్గొని పలు సమస్యల పట్ల అనేక పోరాటాల్లో పాల్గొన్నటువంటి పల్లెర్ల శ్రీనివాస్ కి ఈ అవకాశం కల్పించాల్సిందిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి ల సూచన మేరకు తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగిందని తెలిపారు. మునుముందు ప్రజల సమస్యల పట్ల పార్టీ బలోపేతం పట్ల కృషి చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పల్లెర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు కి, మహిళా విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, జిల్లా కన్వీనర్ మోరే గణేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# మంథని ప్రాంతంలో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత ఇంప్రూవ్ కావాలి

### ప్రతి నెలా మంథని ఎంసిహెచ్‌లో కనీసం 25 ప్రసవాలు జరగాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:

ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం కల్గించాలని, మంథని ప్రాంతంలో ప్రజలకు అందించే వైద్య సేవలు మరింత ఇంప్రూవ్ కావాల్సి ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అమలు పై సంబంధిత వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పని తీరు చాలా ఇంప్రూవ్ చేసుకోవాలని అన్నారు. ఆసుపత్రిలో మొత్తం 14 వైద్య సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజల నుంచి వైద్యులు అందుబాటులో ఉండటం లేదు అనే ఫిర్యాదులు వస్తున్నాయని, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం, సిసి కేమేరాల ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని ఆసుపత్రి నుంచి అధికంగా రిఫరల్ కేసులు రాకుండా చూడాలని, అత్యవసర క్రిటికల్ కేసుల ను మాత్రమే పెద్దపల్లి,గోదావరిఖని కు రిఫర్ చేయాలని అన్నారు.మంథని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో నెలకు 25 ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ల వారిగా గర్భిణీ స్త్రీల ను ట్రాక్ చేస్తూ ప్రసవం కోసం మంథని ఎంసిహెచ్ ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. ప్రసవాల తర్వాత అవసరమైన పోస్ట్ ఆపరేటివ్ కేర్ సరిగ్గా ఉండేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. నవజాత శిశువుల సంరక్షణ కోసం అవసరమైన వార్మర్, ఇతర పరికరాల ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. సిహెచ్‌సి మంథని లో ఔట్ పేషెంట్ సేవలు పెరగాలని, వైద్యులు ఓపి సమయంలో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు, ఇతర సిబ్బంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటూ రోగులను సరిగ్గా రిసివ్ చేసుకుంటూ మెరుగైన వైద్యం అందిస్తే ప్రజల్లో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. వైద్యులు, సిబ్బంది సెలవుల మంజూరు ప్రణాళిక ప్రకారం జారీ చేయాలని,జ్యూలై నెలలో స్పష్టమైన మార్పు చూపించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, డిసిహెచ్ఓ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

# సమయపాలన, విధుల్లో పారదర్శతకు ఫేసియల్ రికగ్మిషన్ హాజరు విధానం అమలు

### జడ్పీ సీఈఓ కే.నరేందర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఉద్యోగుల సమయపాలన, విధుల్లో పారదర్శతకు ఫేసియల్ రికగ్మిషన్ హాజరు విధానాన్ని అమలు చేయడం జరుగుతుందని జడ్పీ సీఈఓ కే.నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఫేషియల్ రికగ్నైన్షన్ హాజరు (బయోమెట్రిక్ అటెండెన్స్) ఈ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పరికరాలు కోనుగోలు చేసి ఆయా మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాలకు పంపించామని అన్నారు. విధులకు హాజరు, ఇంటికి వెళ్ళే సమయాల్లో ఉద్యోగులు సిబ్బంది అంతా బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంటుందని, దీంతో ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసే అవకాశం ఉంటుందని ముఖ్య కార్య నిర్వహణాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పేద విద్యార్థులకు షూస్ పంపిణీ

పెద్దపల్లి,ప్రభాతవార్త:



పెద్దపల్లి 2వ వార్డులోని ఇండియన్ మిషనరీ ఎడెడ్ గవర్నమెంట్ స్కూల్‌లోని పేద విద్యార్థులకు శివసాయిమల్టీ ప్రొడ్యూసర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ కమల, మాజీ కౌన్సె లర్ తాడూరి శ్రీమన్నారాయణ, షేర్ హోల్డర్ శ్రీధర్, బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి, లక్ష్మీనారాయణ, సరిత, కనక లక్ష్మి, జి.సరిత, స్వప్న, స్రవంతి, హారతి, లక్ష్మి, కళ్యాణి, రాణి, హెడ్మాస్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులున్నారు.

# మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వెంటనే చెల్లించాలి ఎఐటియుసి అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ డిమాండ్ చేశారు.పెద్దపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం బుధవారం జరిగింది.అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 నుంచి 10వ తరగతి వరకు 4 నుంచి 6 నెలల మెస్ బిల్లులు, కార్మికులకు గౌరవ వేతనం, కోడిగుడ్ల బిల్లులు పెండిరగ్‌లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో జిల్లా మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొంటారని తెలిపారు. ఆగస్టు 14వ తేదీ వరకు మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం 10వేలు ఇచ్చి, అంగన్‌వాడీ లాగా నిత్యవసర సరుకుల మొత్తం గ్యాస్‌తో సహా ఇవ్వని పక్షంలో ఆగస్టు 15వ తేదీ నుంచి జిల్లాలోని 14 మండలాల్లో మధ్యాహ్న భోజనం నిలిపివేసి సమ్మెలోకి దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాకకుల కళావతి, ధరణి సుమలత, నూనెటి రాధమ్మ, వీరగోని భాగ్యలక్ష్మి,ఓదెల రమేష్, రత్నమాల,రాజేశ్వరీ తదితరులున్నారు.

# 7న గ్రామగ్రామాన ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఎంఆర్‌పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ నెల 7న గ్రామ గ్రామాన వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, వేడుకలను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ పెద్దపల్లి మండల ఇన్‌ఛార్జి అంబాల నరేష్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి మండలం కొత్తపల్లిలో మాదిగల చైతన్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థలో అణగారిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా ఏకం కావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మందకృష్ణ మాదిగ మొదలుపెట్టిన ఎంఆర్‌పిఎస్ ఉద్యమ ప్రభావం అన్ని అణగారిన కులాల్లో సామాజిక చైతన్యాన్ని రగిలించిందని అన్నారు. ప్రతి కులం తమ అస్తిత్వాన్ని చాటుకోవడానికి సంఘాల ఏర్పాటు చేసుకొని పోరాట బాటలోకి వచ్చాయని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయం సాధించిన నేపథ్యంలో అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె సదానందం, పల్లె విజయ్, పెర్క సంతోష్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేసి కేంద్రానికి తగిన గుణ పాఠం చెప్పాలి

### గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



దేశ వ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెప్పాలని గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. సింగరేణి కార్మిక సంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఎఐటియుసి బ్రాంచ్ జిగురు రవీందర్ అధ్యక్షతన ఓసిపి 3 కృషి భవన్‌లో మంగళవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక అనుకూల 44 చట్టాలను తీసివేసి కేంద్రంలోని కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్‌లు తీసుకువచ్చి దేశంలోని బడా పారిశ్రామికవేత్తలకు, మల్టీనేషన్ కంపెనీలకు దేశంలోని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చాలని చూస్తుందని, దీనికి నిరసనగా జ్యులై 9న దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో సింగరేణి కార్మిక వర్గం ఐక్యంగా నిలబడి సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు అక్రమ్, తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, కె.విశ్వనాథ్, ఎల్.ప్రకాష్, వైవి.రావు, కె.రాజారత్నం, జె.రాంచందర్, అన్నారావు, శ్యాంసన్, రవి కుమార్, ఎం.మహేందర్, రవీందర్, సాగర్, కుమారస్వామి, కె.సత్యనారాయణ రెడ్డి, సంపత్ రెడ్డి, కె.రవీందర్, కె.ప్రవీణ్, వెంకన్న, ఐలి శ్రీనివాస్, ఎం.తిరుపతి తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 1లో 94శాతం బొగ్గు ఉత్పత్తి

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1లో జూన్ మాసంలో 94శాతం బొగ్గు ఉత్పత్తి జరిగిందని జిఎం డి.లలిత్‌కుమార్ వెల్లడిరచారు. మంగళవారం జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ మాసానికి 3,77,100 టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని కేటాయించగా, 3,56,262 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు తెలిపారు. గనుల వారిగా జిడికె 1, 3 నుంచి 15,561 టన్నులు, జిడికె 2, 2ఎ నుంచి 12,101 టన్నులు, జిడికె 11వ గని నుంచి 41,246 టన్నులు, జిడికె ఓసిపి 5 నుంచి 2,87,356 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో 2025 26 వార్షికంగా ఇప్పటి వరకు 11,93,400 టన్నులకు గాను 9,26,573 టన్నులతో 78శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎజిఎం ఆంజనేయులు, డిజిఎం ఆంజనేయ ప్రసాద్, పిఎం రవీందర్ రెడ్డి, ఏజంట్ చిలుక శ్రీనివాస్, డిజిఎంలు జితేందర్ సింగ్, ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎం.వీరారెడ్డి తదితరులున్నారు.

# లయన్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులకు సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులకు క్లబ్ ప్రతినిధులు జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ భారతరత్న ప్రఖ్యాత డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ మా సేవల్ని గుర్తించి సన్మానించినందుకు లయన్స్ క్లబ్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంల మాటేటి సంజీవ్ కుమార్, వలస నీలయ్య, మాటేటి శ్రీనివాస్, జగన్, భూమేష్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*గంగాధర,(ప్రభాతవార్త)..*



గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కొలేపాక మల్లయ్య అనారోగ్యంతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న సామాజికవేత్త తుడి లచ్చన్న దహన సంస్కారాల నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు టీ ఎల్ యువసేన సభ్యులు అందజేశారు.

## సింగిల్ విండో సేవలను రైతులు వినియోగించుకోవాలి

చైర్మన్ వెల్మ మల్లారెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి పట్టణంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంగం సేవలను సంఘ పరిధిలోని రైతులు వినియోగించు కోవాలని సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి అన్నారు ఈ మేరకు ఆయన చాంబర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు రైతులందరి సహకారంతో మన సహకార సంఘాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలిపామని అన్నారు సిబ్బంది పనితీరు అభినందనీయమని తెలిపారు రైతులు తమ కావాల్సిన విత్తనాలను మందులను సహకార సంఘాల నుంచి తీసుకొని లబ్ధి పొందాలని సూచించారు రైతులకు అన్ని రకాల సేవలను అందించేందుకు తమ పాలకవర్గం సిద్ధంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కళ్లెం తిరుపతిరెడ్డి పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

## వైద్యులు అందించే సేవలకు వెల కట్టలేము

సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** వైద్యులు అందించే సేవలకు వెలకట్టలేమని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈ మేరకు అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యులు డాక్టర్ శ్రీ కీర్తన ను ఘనంగా సత్కరించిన సందర్భంగా వారు మాట్లాడారు డాక్టర్లు కనిపించే దేవుళ్ళని వారి సేవలను కొనియాడారు మనం అన్ని రంగాలలో రాణించాలంటే ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యంగా ఉండాలంటే వైద్యుల సేవలు తప్పనిసరి అవసరమని అన్నారు ఈ సందర్భంగా ఆసుపత్రి లో జరిగే ప్రథమ చికిత్సల గురించి విద్యార్థులకు మండల వైద్యాధికారి శ్రీ కీర్తన విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవిసిబ్బంది సిద్ధార్థ విద్యాసంస్థల ఉపాధ్యాయ బృందంపాల్గొన్నారు

## నూతన ఎస్ఈ సుదర్శనంకు సన్మానం

**కోరుట్ల, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సుదర్శనం బదిలీపై జగిత్యాలకు విచ్చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ కార్మిక సంఘం టీఆర్ వికెఎస్ యూనియన్ ఆధ్వర్యంలో శుభా కాంక్షలు తెలిపారు. వివిధ కార్మికుల సమస్యలపై చర్చించగా ఎస్ఈ సానుకూలంగా స్పందించి, త్వరలో సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేణు, జిల్లా కార్యదర్శి రాజావీరు, జగిత్యాల డివిజన్ అధ్యక్షులు సతీష్, కార్యదర్శి మధు, మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు దేవరాజు, కార్యదర్శి శ్రీధర్, సిటీ సర్కిల్ ప్రెసిడెంట్ సతీష్, కార్యదర్శి చంద్రశేఖర్, కార్మికులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

టి ఎస్ ఎస్ యు ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గం శ్రీనివాస్



**చొప్పదండి ప్రభాతవార్త,** భద్రాద్రి జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజేష్ రోడ్డు ప్రమాదంలో విధి నిర్వహణలో మృతి చెందాలని ఆయన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోశాధికారి ఎం ఐ ఎస్ దుర్గం శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు పట్టణంలోని ఎమ్మార్సీ భవనంలో విరామ సమయంలో మృతుని చిత్రపటానికి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి మాట్లాడారు సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రభుత్వం మధ్య జరిగిన సమ్మె కాలపు ఒప్పందాలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా డేటా ఎంట్రీ ఆపరేటర్ ల సంఘం ప్రధాన కార్యదర్శి బియ్యం కార్ శ్రీకాంత్ ఐ ఈ ఆర్ పి భవిత ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్ కట్టెకోల పద్మ ఆర్ట్ ఉపాధ్యాయులు చేకూరి గోపాల్ చంద్రశేఖర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ సహకార వారోత్సవాలు



అంతర్జాతీయ సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా క్రిబ్ కో సంస్థ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి చొప్పదండి లో సంఘ పాలక వర్గం, రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. అతిథిగా జిల్లా సహకార అధికారి రామానుజ చార్యులు చైర్మన్ వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ ఈ 2025 సంవత్సరంని ఐక్య రాజ్య సమితి సహకార సంవత్సరం గా గుర్తించడం శుభ పరిణామం అని అంతర్జాతీయ సహకార వారోత్సవాలు జరపడం పట్ల సహకార రంగం ద్వారా జరిగే సేవలను సహకార సంఘాల అవసరాన్ని మరింత విస్తృతంగా రైతులకు చేర వేయగలమని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి కళ్లెం తిరుపతిరెడ్డి సంఘ ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్ ,డైరెక్టర్లు కళ్లెం లక్ష్మా రెడ్డి,గుర్రం ఆనంద రెడ్డి,మంగళారపు మల్లారెడ్డి,నాంపల్లి మల్లయ్య మాజీ సహకార అధికారి గుర్రం ఇంద్రసేన రెడ్డి,రైతులు గుర్రం రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,రమణ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న స్నేహితునికి ఆపన్న హస్తం

**చొప్పదండి ప్రభాతవార్త,** అనారోగ్యంతో బాధపడుతున్న చిన్ననాటి మిత్రునికి పలువురు స్నేహితులు ఆపన్నాస్తం అందించి నేనున్నానని భరోసా కల్పించారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన కల్లేపల్లి విజయ్ కుమార్ అనారోగ్యంతో బాధపడడంతో ఆయన స్నేహితులు పలువురు కలిసి 43 వేల నగదును అందించి చేతను అందించారు ఆరోగ్య అవసరాల కోసం వినియోగించుకోవాలని మిత్రులు సూచించారు ఈ కార్యక్రమంలో అడ్వొకేట్ పాఠశాల కరస్పాండెంట్ ముద్దం నరేందర్ గౌడ్ సాంబారి శ్రీనివాస్ వచ్చునూరి తిరుపతి తాటిపల్లి శివ గుండేటి కనకరాజు రుద్ర సుధాకర్ పలువురు స్నేహితులు పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## మల్యాల మహేందర్ కు ఘన సన్మానం

*చొప్పదండి ప్రభాతవార్త,*



చొప్పదండి మండలం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు మల్యాల మహేందర్ ను కొలిమికుంట మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం సన్మానించారు ఈ కార్యక్రమంలో కొలిమి కుంట అధ్యక్షులు ఆవుల రమేష్ ఉపాధ్యక్షుడు సత్తు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సప్త తిరుపతి మాజీ అధ్యక్షులు తోట రాజన్న రాజామాజీ ఎంపీటీసీ తోట కోటేష్ వార్డ్ మెంబర్లు సత్తు పరుశురాం ఆకుల సురేష్ పాల్గొన్నారు

## జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో ఆదర్శ విద్యార్థులకు బంగారు పథకాలు

*చొప్పదండి ప్రభాతవార్త,*




మండల పరిధిలోని రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొని బంగారు పతకాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ తెలిపారు ఈ మేరకు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్లో నిర్వహించిన జూనియర్ స్థాయి టైక్వాండోపోటీలలో పదవ తరగతి విద్యార్థి శ్రీ గాధస్పందన బంగారు పథకాన్ని సాధించారు జె రామ్ చరణ్ కూడా బంగారు పతకాన్ని సాధించారు జాతీయ స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు గెలుపొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

*భీమారం, (ప్రభాతవార్త) :*

భీమారం మండలంలోని గోవిందారం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులు ఈరవేని మల్లేశం, బత్తుల రాజేశంలకు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. పేదల వైద్య ఖర్చులకు అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్, స్థానిక నాయకులకు తమ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు వైద్య సహాయం అందించడానికి ఉద్దేశించిన పథకం అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ గల్ఫ్ కన్వీనర్ ప్యాట నారాయణ, మాజీ సర్పంచ్, భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోకల నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపు శేఖర్, సీనియర్ నాయకులు పుల్లూరి దేవయ్య, సత్తయ్య, వెంకటేష్, బింగి స్వామి, తోట అనిల్ కే భూమయ్యతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పలు దేవాలయాల అభివృద్ధికై రూ.1.95 కోట్ల మంజూరు

**- భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు కృషి**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ నియోజక వర్గ పరిధిలోని పలు దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణకు సిజిఎఫ్ కింద రూ.1.95 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు దేవాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. వేములవాడ నియోజక వర్గ పరిధిలోని కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి 50లక్షలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి రూ.50లక్షలు, మేడిపల్లి మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి 45లక్షలు, వేములవాడ అర్బన్ మారుపాక గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయానికి 50లక్షల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నిధులతో ఆయా దేవాలయాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు, పునర్నిర్మాణం, మరమ్మత్తులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికే వేములవాడ పట్టణంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసిన విషయం విధితమే. నియోజక వర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమంతోపాటు నియోజక వర్గంలోని పలు దేవాలయాలను అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. నిధులు మంజూరు చేయించినందుకు ఈ సందర్భంగా ప్రజలు, భక్తులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎస్పీ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన నాంపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, వేముల వాడలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి అనుబంధంగా భావించబడుతుంది. ఈ పుణ్యక్షేత్రాన్ని సందర్శించేందుకు ప్రతి రోజు వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీతో పాటు పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్ ఇతర పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, ఆలయ ప్రధాన పూజారి ఎస్పీకి ఘన స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనం కల్పించారు. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకుని, జిల్లా శాంతి భద్రతల కొరకు ప్రత్యేకంగా ప్రార్థించారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన రాంచందర్‌రావును బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో బిజెపి వేములవాడ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర అధ్యక్షుని నివాసంలో కలిసి ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. త్వరలోనే వేములవాడ రాజన్న క్షేత్రాన్ని దర్శించుకుంటానని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు చెప్పినట్లు ప్రతాప రామకృష్ణ తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు చిరు సన్మానం





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

డాక్టర్స్ డేను పురస్కరించుకొని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇద్దరు డాక్టర్లకు మంగళవారం చిరు సన్మానంచేశారు. డాక్టర్ కె.శ్రీనివాస్, డాక్టర్ లక్ష్మీ గ్రామణిలను ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ క్యాక్రమంలో గోదావరిఖని వాసవి క్లబ్ అధ్యక్షుడు గుండా రమేష్, జిల్లా ఐపిఎస్ కె.లచ్చన్న, జిల్లా కో ఆర్డినేటర్

## వేములవాడలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ పట్టణంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. పట్టణంలోని మానస పిల్లల ఆసుపత్రిలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమణను ఆసుపత్రి సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వైద్యునికి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

## వేములవాడలో లయన్స్ క్లబ్ శతాబ్ది ఉత్సవాలు

◆ఫ్లాగ్ హోస్టింగ్ నిర్వహించిన పట్టణ, రూరల్ అధ్యక్షులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ శతాబ్ది ఉత్సవాలను వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేములవాడ పట్టణ అధ్యక్షుడు చికోటి సంతోష్, రూరల్ అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ప్రజా సేవలో ముందుం టుందని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాపెల్లి శ్రీధర్, కోల శ్రీనివాస్, డాక్టర్ ఆనంద రెడ్డి, తోట శేఖర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలుంటే పోలీసు సహకారం తీసుకోవాలి

–రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఎస్పీ చంద్రయ్య

చ్యందుర్తి జూలై 1 : ప్రభాతవార్త:

ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల సహకారం తీసుకోవా లని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామాన్ని మంగళవారం ఏఎస్పీ చంద్రయ్య సంద ర్శించి ఇటీవల తెలుసుకుకు గుర్తై సరైన వైద్యం అందక బాలిక మృతి చెందాగా, ఆర్ఎంపీపై నమోదైన కేసులో మృతురాలి కుటుంబ సభ్యులను సాక్షులను విచారించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాటా డుతూ మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పిం చారు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. క్రిమి కీటకాలు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ గాండ్ల వెంకటేశ్వర్లు, ఎస్సై జిల్లెల రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన వేములవాడ బిజెపి నేతలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



తెలంగాణ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ డా. రామ్ చందర్ రావు కు శుభాకాంక్షలు తెలుపుతూ, బీజేపీ రాష్ట్ర నాయకుడు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో పలువురు ముఖ్యనాయకులు పాల్గొన్నారు. నూతన రాష్ట్ర అధ్యక్షుడికి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రత్యేకతగా రాజన్న లడ్డూ ప్రసాదం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి రామ్ చందర్ రావు నాయకత్వం లో మరింత బలం చేకూరుతుందని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు పార్టీ కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఎంపీడీవో

చందుర్తి,జూలై 01: ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని ఎల్. రాధ సందర్శించారు.ఈ సందర్భంగా పిల్లలు,గర్భిణీ స్త్రీలు,బాలింతల వివరాల రికార్డులను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీలో నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ప్రదీప్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ రమాదేవి,పంచాయతీ కార్యదర్శి అనిల్,అంగన్వాడి ఉపాధ్యాయురాలు రాధిక పాల్గొన్నారు.

## మొక్కలు నాటే ప్రక్రియను పూర్తి చేయాలి

–డీఆర్డీఓ శేషాద్రి

చందుర్తి–ప్రభాతవార్త:



ప్రభాతవార్త మొక్కలు నాటే ప్రక్రియను వేగ వంతంగా పూర్తి చేయా లని రాజన్న సిరిసిల్ల జిల్లా డిఆర్డిఓ శేషాద్రి అన్నారు. చందుర్తి మం డలం మూడపల్లి గ్రామం లో ఉపాధి హామీ పను లను డిఆర్డిఓ శేషాద్రి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామములో జరుగుతున్న ప్లాంటేషన్ ఫిట్టింగ్ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చందుర్తి మండల ప్లాంటేషన్ టార్గెట్ 7వేలు వేగవంతంగా పూర్తి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాధ, ఉపాధి హామీ ఏపీఓ రాజయ్య, ఎంపీ ఓ ప్రదీప్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, టెక్నికల్ అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శి, ఫిల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలి

**కార్పొరేట్ జ్యువెల్లరీ వ్యవస్థకు ప్రభుత్వ మద్దతును ఉపసంహరించుకోవాలి**

**మంథని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదుంపురం విజయ్‌కుమార్**



మంథని,ప్రభాతవార్త: కార్పొరేట్ జ్యువెలరీషాపుల మూలంగా వృత్తులు కోల్పోయి స్వర్ణకారులు ఆర్థికఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,స్వర్ణకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే స్వర్ణకార వెల్ఫేర్‌బోర్డు ను ఏర్పాటు చేయాలని మంథని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మోదుంపురం విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు.మంగళవారం మంథనిలో అత్యవసరంగా ఏర్పాటు చేసిన స్వర్ణకార సంఘం సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలో మలబార్ గోల్డ్ కార్పొరేట్ సంస్థ సుమారు రూ.700 కోట్ల పెట్టుబడితో ప్రారంభించనున్న కర్మాగారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించబోతుండడాన్ని పెద్దపల్లి జిల్లా స్వర్ణకార సంఘం,మంథని స్వర్ణకార సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చేతివృత్తు లకు చేయూతను అందించవలసిన ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉంటూ తరతరాలుగా కులవృత్తులను నమ్ముకున్న స్వర్ణకారుల బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఇలాంటి నిర్ణయాల వల్ల స్వర్ణకార వృత్తిదారులు ఇంకా పనులు కోల్పోయే అవకాశం ఉన్నదని పేర్కొన్నారు.ఓవైపు పెరుగుతున్న బంగారం ధరల మూలంగా పనులు లేక ఇప్పటికే అనేకమంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్న తరుణంలో ప్రభుత్వం చేపడుతున్న ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్పొరేట్ జ్యువెలరీ వ్యవస్థకు అందించదలచుకున్న మద్దతును ఉపసంహరించుకొని స్వర్ణకార వృత్తిదారులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.చేనేత కార్మికులకు ఇచ్చినట్లుగానే స్వర్ణకారులకు కూడా ఆర్థిక సహాయం అందించాలని,50ఏళ్లు నిండిన స్వర్ణకారులకు మూడువేల పింఛన్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈసమావేశంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రచారకార్యదర్శి వంగల తిరుమలేష్, స్వర్ణకార సంఘం జిల్లా ముఖ్య సలహాదారుల పూసాల బాలాజీ, జిల్లా కార్యదర్శి సిరికొండ నాగన్న,జిల్లా సహాయకార్యదర్శి కందుకూరి రామ్మూర్తి,జిల్లా ప్రచార కార్యదర్శి దేవరకొండ నగేష్, మంథని పట్టణ సహాయ కార్యదర్శి బొల్లంపల్లి లక్ష్మణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త బుక్‌లెట్స్ ఆవిష్కరించి, కార్మికులకు పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



జూలై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియూ అనుబంధ రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద సమ్మె బుక్లెట్స్‌ను ఆవిష్కరించి, కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని, దేశంలోనే అసంఘటిత రంగ కార్మికులకు గత తొమ్మిది సంవత్సరాల నుండి కనీస వేతనాలు పెంచకుండా, నిర్లక్ష్యం వహిస్తూ కార్మిక కుటుంబాలకు తీరని ద్రోహం చేస్తుందని దుయ్యబట్టారు. వెంటనే కనీస వేతనాలు సవరించి, రూ.26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఎన్టీపీసీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దండ రాఘవరెడ్డి, కాదాశి మల్లేష్, జి.సంపత్, వి.శ్రీనివాస్, ఈ.నరేష్, రామస్వామి, ఆర్.సంపత్, ఎం.రవి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని సింగరేణి సెక్టార్ 1 స్కూల్‌కు వెళ్ళి అక్కడ పని చేస్తున్న కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీ లకు గత కొన్ని నెలల నుంచి బిల్లులు చెల్లించడం లేదని, అదేవిధంగా ఈ పథకం కింద పని చేస్తున్న కార్మికులకు గౌరవ వేతనం 3వేల రూపాయలు జనవరి నుంచి చెల్లించడం లేదని, వెంటనే ఏజెన్సీలకు బిల్లుల చెల్లింపుతో పాటు కార్మికులకు పెండిరగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఏరియా వర్క్ షాప్ షెడ్లకు మరమ్మతులు చేపట్టాలి

**ఎఐటియుసి వర్క్ షాప్ కార్యదర్శి బలుసు రవి**

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ షెడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని ఎఐటియుసి వర్క్ షాప్ కార్యదర్శి బలుసు రవి డిమాండ్ చేశారు.ఏరియా వర్క్‌షాప్‌లోని దాదాపుగా అన్ని సెక్షన్లలో వర్షం వస్తే వర్క్ షాప్ అంతా వర్షం నీటితో నిండి ఉంటుందని, దీని వల్ల పని చేసే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే వర్క్ షాప్ షెడ్‌లు రిపేర్ చేయాలని ఎన్నో సార్లు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే ఏరియా వర్క్ షాప్‌లో షెడ్‌లు రిపేర్ చేయాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

గోదావరిఖని, ప్రభాతవార్త:



పాలకుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రామగుండం ఎమ్మెల్యే సతీమణి మంగళవారం ముగ్గు పోసి, భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## బాధ్యతల స్వీకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:




ఆర్‌ఎఫ్‌సిఎల్ యూనిట్ హెడ్‌గా రాజీవ్ ఖుల్బే మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన తన కెరీర్‌ను 1988లో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్) లో మేనేజ్మెంట్ ట్రైనీగా ప్రారంభించారు. యూనిట్ హెడ్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఈ సందర్భంగా పలువురు అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**మంథని వార్త**



## అంగన్వాడి ఉద్యోగుల సమ్మె నోటీస్

మంథని,ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించాలని పర్మినెంట్ చేయాలని ఎనిమిది గంటల పని విధానం ఉండాలని తదితర డిమాండ్స్ పరిష్కారానికై జులై 9న జరిగే అఖిల భారత సమ్మెలో మంథని ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొంటారని మంగళవారం ఐసిడిఎస్ అధికారులకు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.జ్యోతి సిఐటియు జిల్లా నాయకుడు బూడిద గణేశ్ పాల్గొన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడం వల్ల అంగన్వాడీలు సమస్యలపై అడిగే హక్కును కూడా కోల్పోతారని చట్టబద్ధత చట్టబద్ధ సౌకర్యాలకు అంగన్వాడీలను దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు దేశవ్యాప్తంగా జరిగే ఈ సమ్మెలో అంగన్వాడీలు పాల్గొనడం ద్వారా హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## శ్రీపాల్ రెడ్డి అవినీతి బాగోతాన్ని బయట పెడతాం

**-చురుకుగా పని చేసే కార్యకర్తలను సస్పెండ్ చేయడం దౌర్భాగ్యం**

**-పిఆర్‌టియు టిఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు కర్రు సురేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవినీతి బాగోతాన్ని అన్ని ఆధారాలతో రాబోయే




రోజుల్లో బయట పెడతామని పిఆర్‌టియు టిఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు కర్రు సురేష్ అన్నారు. తనపై చేసిన తప్పుడు ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్దమని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి, పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర శాఖకు సవాలు విసిరారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి ఆధారాలు లేని తప్పుడు ఆరోపణలు, క్రమశిక్షణ పేరుతో చేసిన సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చేసిన అక్రమాలపై, సంఘానికి అతను చేస్తున్న అన్యాయంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 6 డిఏలు పెండిరగ్, పిఆర్‌సి ఆలస్యం, సర్వీస్ రూల్స్ మూలన పడ్డ సమయంలో సమస్య పరిష్కార దిశగా ప్రయత్నాలు చేయకుండా ఇలా చురుకుగా పనిచేసే కార్యకర్తలను సస్పెండ్ చేయటం దౌర్భాగ్యమన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులు పన్నినా కార్యకర్తల నుండి, ఉపాధ్యాయ సమాజం నుండి తనను వేరుచేయలేరని ఆయన పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతో తనను సస్పెండ్ చేశారని అన్నారు. గత గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు ప్రతిష్టగా తీసుకున్న నరేందర్ రెడ్డి ఎన్నికల్లో వారికి వ్యతిరేకంగా శ్రీపాల్ రెడ్డి పని చేసిన తీరుపై కమిటీ వేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అసలు అతను పిఆర్‌టియు టిఎస్ ఎమ్మెల్సీ కాదని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు రాజమౌళి, రామన్న, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, కుమార్ రఘుబాబు, సతీష్, అరుణ్ కుమార్, రవి, నాగరాజు, సంపత్, స్వామి, రాజిరెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అగ్గిమల్ల గ్రామ అధ్యక్షుడిగా గంగాధర్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఎమ్మార్పీఎస్ అగ్గిమల్ల గ్రామ నూతన కమిటి ని మంగళవారం అంబెద్కర్ సంఘ భవనం లో ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ గొల్లపల్లి మండఅధ్యక్షులు చెవులమద్ది రమేష్ హాజరయ్యారు.అధ్యక్షులుగా గంగాధర గంగాధర్ ను నియమించి నియామక పత్రం అందజేశారు. ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి హరీష్, శనిగరపు నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా చిట్యాల శేఖర్, కార్యదర్శి గా చెలిగంటి హరీష్, సంయుక్త కార్యదర్శులుగా కొల్లూరు నరేష్, గంగాధర సునీల్,చలిగంటి రాజేష్ లను నియమించారు.నూతన అధ్యక్షుడికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ సంఘ యూత్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు నిఘంటువులు పంపిణీ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండలం లోని మల్లన్నపేట గ్రామానికి చెందిన నాయకులు అవారి చందు పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ని విద్యార్థులకు దీక్షనరీలు,వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా డిక్షనరీలను ఉపయోగించుకొని బాగా చదువుకొని ఉన్నత స్థాయిలోకి రావాలని విద్యార్థులకు సూచించారు.ప్రపంచం లో ముందుకు వెళ్లాలంటే ఇంగ్లీష్ భాష అవసరం కాబట్టి విద్యార్థిని ,విద్యార్థులు ఇంగ్లీష్ ను సక్రమంగా నేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భీమ సత్యం,బండి విజయ్,నస్పూరి రాజన్న, గర్వందా వెంకన్న,బండారి శ్రీనివాస్,గాదం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ సెంటర్‌ను నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ రీజనల్ సెంటర్‌ను నిరుద్యోగ యువతీ యువకులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందించడంలో టాస్క్ ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని, యువత భవిష్యత్తును నిర్మించుకోవడానికి ఈ అవకాశాన్ని వాడుకోవాలని, టాస్క్ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ప్లేస్‌మెంట్ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. టాలీ విత్ జీఎస్టీ కోర్సు ను పూర్తి చేసిన విద్యార్థులకు టాస్క్ సర్టిఫికెట్లు పంపిణీ చేసిందని , కోర్సు ను విజయవంతంగా పూర్తి చేసిన యువతకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. టాస్క్ ద్వారా అందించే కోర్సు లు విద్యార్థులకి ఉద్యోగ అవకాశాలు పొందడంలో మ్కెలెన మద్దతుగా నిలుస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు టాస్క్ అందించే శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని, మీ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పోందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## మొక్కలు నాటడం బాధ్యతగా భావిస్తున్నాం

ధర్మపురి, ప్రభాతవార్త:



పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం బాధ్యతగా భావిస్తామని దేవస్థానం ఈవో శ్రీనివాస్,ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా దేవస్థానం పక్షాన ధర్మపురి క్షేత్రంలో గల ఓల్డ్ టీటీడీ ధర్మశాల ఆవరణలో మంగళవారం సిబ్బందితో కలిసి వివిధ రకాల మొక్కలను నాటారు. ఖాళీ స్థలంలో సుమారు 100 మొక్కల్ని నాటిన అనంతరం మరి మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షి ంచే బాధ్యత సైతం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## త్వరితగతిన పెండింగ్ ఇంట్రా పనులను పూర్తి చేయాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరాపై సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో చేపట్టిన పెండింగ్ త్రాగు నీటి ఇంట్రా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మిషన్ భగీరథ ఇంట్రా త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. అంతర్గం, పాలకుర్తి, మంథని, కమాన్ పూర్, ముత్తారం, రామగిరి మండలాల్లోని గ్రామాల్లో పెండిరగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనులకు సంబంధించి చేపట్టిన పనుల పురోగతి వివరాలను కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలో పెండిరగ్ ఉన్న ఇంట్రా మిషన్ భగీరథ పనుల పూర్తి కు దృష్టి సారించాలని అన్నారు. ఫిబ్రవరి నెలలో మంజూరు చేసిన ఇంట్రా పనులు ఇంకా పూర్తి కాకపోవడం పట్ల కలెక్టర్ కొంత అసంతృప్తి వ్యక్తం చేశారు. వారం రోజులలో ఇండ్లకు పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు చేరేలా చూడాలని అన్నారు. కాంట్రాక్టర్ లో వెంటపడి పనులు త్వరగా అయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు పనుల పురోగతి పై ఇంజనీరింగ్ అధికారులు రివ్యూ చేపట్టాలని అన్నారు. మంథని ప్రాంతంలో త్రాగునీటి సరఫరా లో ఉన్న ఇబ్బందులు గురించి గ్రామాల వారీగా నివేదిక తయారుచేసి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపెల్లి జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా కాకుండా పాత గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థల ద్వారా ఏర్పాటు చేసిన ప్రాజెక్టుల జాబితా తయారు చేసి వాటి పునరుద్ధరణ అవకాశాలపై రిపోర్ట్ అందించాలని అన్నారు. వర్షాకాలం నాలుగు నెలల పాటు నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అన్నారు. గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ ఓవర్ హెడ్ నీటి ట్యాంకులను ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. డ్రైనేజీ సమీపంలో ఉన్న త్రాగునీటి పైప్‌లైన్ల భారీ వర్షాల సమయంలో మిక్స్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టల్స్ లకు సమృద్ధిగా త్రాగునీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి సంక్షేమ హాస్టల్ వద్ద త్రాగునీటి సరఫరా పరిస్థితులను మిషన్ భగీరథ అధికారులు స్వయంగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలకు నీటి సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలంలో జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని, ధర్మారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక సంజీవని హాస్పిటల్ డాక్టర్ ప్రశాంత్ ఎంబిబిఎస్, మరియు పోస్టల్ డే సందర్భంగా పోస్ట్ ఆఫీసులో ఎస్‌పిఎం,బిపిఎంలను శాలువాలతో సత్కరించడం అనంతరం స్వీట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు మల్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, కోశాధికారి గుంత సతీష్, వాసవి క్లబ్ సభ్యులు, ఈగం ప్రసాద్, సామ శ్రీనివాస్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:





ధర్మపురి పట్టణంలో డాక్టర్స్ డే వేడుకల్ని మంగళవారం లయన్స్ క్లబ్ నిర్వాహకులతో పాటు స్థానిక ఆంగ్లోవేదిక్ కాన్వెంట్ పాఠశాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. వేరువేరుగా నిర్వహించిన ఇట్టి కార్యక్రమాల్లో భాగంగా లయన్స్ క్లబ్ నిర్వాహకులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సన్మానించి, మెమొంటోలను అందించారు.అలాగే ఆంగ్లో వేదిక్ కాన్వెంట్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు వైద్యుల వేషధారణతో నిర్వహించిన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమాలలో లయన్స్ క్లబ్ బాధ్యులు మామిడాల రవీందర్, సర్జారావ్ ,పప్పుల శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్, జక్కు రవీందర్, ఇందారపు రామకృష్ణ, సాయిని సత్యనారాయణ, అశోక్, పాఠశాల కరస్పాండెంట్ గట్ల శ్రీనివాస్,ప్రిన్సిపాల్ సంగనబట్ల సంతోషి, డైరెక్టర్లు సంగనబట్ల దినేష్,తోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి నేతల సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 2, 2ఎ గనిలో సేఫ్టీ కమిటీలో ఎఐటియుసి వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్‌గా, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్‌గా విధులు నిర్వహిస్తున్న జప్రుల్లాఖాన్ ఉద్యోగ విరమణ పొందారు. మంగళవారం జిడికె 2, 2ఎ గనిపై ఎఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ పొందిన జప్రుల్లాఖాన్ దంపతులను ఘనంగా సన్మానించారు. వారి శేష జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, జిడికె 2, 2ఎ ఫిట్ కార్యదర్శులు పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్నతోపాటు మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా డాక్టర్స్ డే,చార్టెడ్ అకౌంటెంట్స్ దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**
వైద్య సేవలు వెలకట్ట లేనివని,సమాజాభివృద్ధిలో వైద్యులు కీలకంగా వ్యవహరిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ లో ఆదర్శప్రాయంగా నిర్వహించినటువంటి జాతీయ డాక్టర్స్ డే, చార్టెడ్ అకౌంటెంట్స్ డే ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా



హాజరై మాట్లాడారు.దేవుడు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని గుర్తుచేశారు. వైద్యుల వలన సమాజం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే కార్యకలాపాలను సజావుగా, సులభంగా,హుషారుగా కొనసాగింప గలుగుతామని అన్నారు.ప్రతి ఒక్కరూ వైద్య వృత్తిని ఆదరించి అన్ని వేళల్లో గౌరవించాలన్నారు.ప్రపంచాన్ని వణికించిన కరోనాని సైతం జయించే విధంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అంకితభావంతో సేవలందించినటువంటి డాక్టర్ల సేవలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే వైద్యుని అవసరం ఉందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.బీసీ రాయి జయంతిని పురస్కరించుకుని నిర్వహించేటువంటి జాతీయ వైద్యుల దినోత్సవము భారతదేశంలో చాలా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. డాక్టర్లు చేసే సేవలను గుర్తించడానికి అనునిత్యం పాట పడుతున్న వారికి మర్యాదపూర్వకంగా ఈ వేడుకలను వేడుకగా నిర్వహించడం ఆనవాయితగా వస్తున్నదని చెప్పారుఅల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు వైద్య వృత్తి పట్ల అవగాహన కల్పించడమే కాకుండా ఆ శాస్త్రంలో నైపుణ్యం పొందే విధంగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తున్నామని తెలిపారు.ప్రపంచ ఆర్థిక రంగానికి మూలస్తంభాలుగా నిలిచేటువంటి చార్టెడ్ అకౌంటెంట్స్ పాత్ర చాలా అమూల్యమైనదని, వారు పోషించేటువంటి పాత్ర ద్వారా అన్ని దేశాలు ఆర్థికంగా కోవడమే కాకుండా ఆర్థికంగా సైతం పటిష్టం చేసుకుని భావితరాలకు అవసరం ఉండే విధంగా వనరులను సైతం సంరక్షి స్తారని చెప్పారు. వారి సలహాలను పాటించిన వారికి అనేక లాభాలు చేకూరుతాయని అన్నారు.ఒకే రోజున చార్టెడ్ అకౌంటెంట్స్, వైద్యుల దినోత్సవం నిర్వహించుకోవడం హర్షించదగ్గమన్నారు. వైద్యులకు,చార్టెడ్ అకౌంటెంట్స్ కు పూలమొక్కలను అందజేసి శాలువాలతో సత్కరించి శుభాభినందనలు తెలియజేశారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోవడమే కాకుండా ఆలోచింపచేసాయి.ఈ వేడుకలలో పలువురు డాక్టర్లు, చార్టెడ్ అకౌంటెంట్స్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

▶కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

▶చింతల్ ఠాణా ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం తనిఖీ

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**
విద్యాలయాల్లోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్ఆర్ కాలనీలోని ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తరగతి గదులను, అలాగే ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాల భవనం అంతస్తు పైన కిచెన్ షెడ్ నిర్మించాలని, వెంటనే పనులు ప్రారంభించి, సాధ్యమైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో నిత్యం చదవడం, రాయడంపై ప్రత్యేక దృష్టి సారించి, నిత్యం అభ్యసన చేయించాలని కలెక్టర్ సూచించారు.డెస్క్ లు తక్కువగా ఉండడంతో, వేరే పాఠశాల నుండి తెప్పించారు. అలాగే విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని



ఆదేశించారు.అనంతరం చింతల్ ఠాణా ఆర్!!ఆర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంత మంది చిన్నారులు ఉన్నారు? ఈరోజు ఎంత మంది వచ్చారు అనే వివరాలను ఆరా తీశారు. అర్హులైన పిల్లలందరికీ బాలామృతం, కోడిగుడ్లు అందరికీ అందించాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువును కొలిచి పరిశీలించారు. చిన్నారుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్, రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతానికి చర్యలు

⊙ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారుల ఇళ్ల నిర్మాణం వేగవంతం అయ్యేలా అధికారులు లబ్దిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.మండలంలోని జగ్గసాగర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.ఇల్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేలా తగిన తోడ్పాటును అందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు.గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకుని,వివిధ కారణాల వల్ల ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి,వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు.ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి,ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని,వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు.కలెక్టర్ వెంట డిఆర్డీఓ రఘువరన్,మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్,తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భగవతి,ఆర్విన్‌ట్రీలో
# వైద్యుల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



వైద్యో నారాయణో హరిః అని భావించే వైద్యుల దినోత్సవ వేడుకలు ఘనంగా మంగళవారం కరీంనగర్ లోని భగవతి,ఆర్విన్ ట్రీ పాఠశాలల్లో నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థులు వైద్యుల యొక్క గొప్పతనాన్ని, ప్రజలకు, సమాజానికి వారందించే సేవలు, కరోనా లో సైతం వారి సేవలు మరువలేనివి అని వివిధ రంగాలలో నిష్ణాతులైన వైద్యుల గురించి వివరించారు.పలువురు చిన్నారులు వైద్యుల వేషధారణలో చాలా చక్కగా వారివారి ప్రత్యేకతలను గురించి వివరించారు.పాఠశాల ఛైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ ప్రాచీన వైద్య నిపుణులైన శుశ్రుతుడు,చరకుడు భాస్కరాచారి మొదలైన వారు ధన్వంతరి వారసులని తెలిపారు.వారిని స్మరించుకుంటూ ఇప్పటికీ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది అని, అందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి వైద్య పరంగా ఎన్నో సేవలు అందించి ఈ మధ్యే స్వర్గస్తులైన డాక్టర్.భూంరెడ్డి,డాక్టర్.సి.హెచ్.రవీందర్ రావు లను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

## డాక్టర్స్ డే వేడుకల్లో
# కాకతీయ స్కూల్ విద్యార్థులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**



నగరంలోని కట్టరాంపూర్ కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు డాక్టర్స్ డే సందర్భంగా నగరంలోని మెడికవర్ హాస్పిటల్ సందర్శించి, హాస్పిటల్ లోని డాక్టర్స్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అలాగే డాక్టర్స్ అందరూ విద్యార్థులతో వారి అమూల్యమైన సమయమును వెచ్చించి, విద్యార్థులందరికి ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడం జరిగింది. పాఠశాల కరెస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మెడికవర్ హాస్పిటల్ డాక్టర్స్ అందరికీ పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్స్ అందరికీ, సిబ్బందికి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గున్నాల అర్చన, ఇంచార్జ్ సందీప్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తితోపాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య**

**డోజర్ సెక్షన్ ఉద్యోగులను అభినందించిన జీఎం**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**
ఈ పోటీ ప్రపంచంలో నిలబడా లంటే బొగ్గు ఉత్పత్తితో పాటు నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, నాణ్యతను పెంచుకుని వినియోగ దారులకు నాణ్యమైన బొగ్గును అందించాలని సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య అన్నారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ ఉత్పత్తి, ఉత్పాదకత సాధించడంలో కృషి చేసిన డోజర్ సెక్షన్ ఉద్యోగులను, అధికారులను జీఎం అభినందించారు. 100 శాతం డోజర్లను అందుబాటులో ఉంచి ఓసిపి 3 ప్రాజెక్ట్ బొగ్గు ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం లేకుండా చేసిన ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా డోజర్ సెక్షన్ ఆవరణలో ఇతర అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ఓటు జీఎం ఎం.రాముడు, ప్రాజెక్ట్ అధికారి ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం (పర్సనల్), అధికార ప్రతినిధి పి.అరవింద్ రావ్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఐఇడి డిజిఎం మురళీకృష్ణ, బేస్ వర్క్ షాప్ ఇన్‌చార్జ్ రాజశేఖర్, డోజర్ సెక్షన్ ఇంజినీర్ శివ కోటయ్య, పర్యావరణ అధికారి వేణు కుమార్, ఇతర నాయకులు కుమారస్వామి, అక్రమ్, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.